1 ANNIVERSARY

www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:14, గురువారం, 02.11.2023



# ఎంఐఎంకు బీజేపీ ఫండింగ్

## అందుకే కాంగ్రెస్ పై పోటీ

- దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య ఫైట్
- కేసీఆర్ లూటీ చేసిన సొమ్ము జనాలకు పంచిపెడ్తం
- బీజేపీ బీసీని సీఎం చేస్తామని చెప్పడం పెద్ద జోక్
- 2 శాతం ఓట్లు లేనోళ్లు సీఎంను డిసైడ్ చేస్తరా?
- కల్వకుర్తి సభలో రాహుల్ గాంధీ సెటైర్స్

**విశాల భారతి, హైదరాబాద్:**

ఎంఐఎంకు బీజేపీ నిధులు ఇస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎక్కడైతే కాంగ్రెస్ పోటీ చేస్తుందో .. అక్కడే ఎంఐఎం సైతం పోటీకి వస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి దోచుకున్న డబ్బులను కక్కించాలని రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. తెలంగాణకు కేసీఆర్ రాజులాగా వ్యవహరిస్తున్నారని, దొరల తెలంగాణకు ప్రజలకు మధ్య యుద్ధమని అన్నారు. కేసీఆర్ లూటీ చేసిన డబ్బుల్ని మీ అకౌంట్లలో వేసేలా ప్రయత్నం చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో విజయభేరి యాత్ర పేరుతో తెలంగాణ కాంగ్రెస్ సభ నిర్వహించింది. ఈ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీపై ఆరోపణలు చేశారు. ''నాకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని కూడా గుంజుకున్నారు. దాంతో నేను ఆ ఇంటిని సంతోషంగా ఇచ్చేశా. మొత్తం దేశం, తెలంగాణ అంతా నా ఇల్లు. అవసరమైతే కోట్లాది మంది ప్రజలు అక్కున చేర్చుకుంటారు. బీజేపీకి ఎవరైతే వ్యతిరేకంగా ఉంటారో వారిపైన ఈడీ, సీబీఐ కేసులు ఉంటాయి. కానీ, బీఆర్ఎస్ పైన ఇలాంటివేమీ ఉండవు. బీజేపీ పెద్దలు తెలంగాణకు వచ్చి ఓబీసీ వ్యక్తిని సీఎంగా చేస్తానంటారు. ఇక్కడ వారికి రెండు శాతం ఓట్లు వస్తే సీఎంని ఎలా చేస్తారు. వీళ్ల తీరు ఎలా ఉందంటే.. అమెరికా అధ్యక్షుడిగా ఓబీసీ వ్యక్తిని మోదీ అమెరికా వెళ్లి చెప్పినట్లుంది. మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, ఉత్తర్ ప్రదేశ్ ఎక్కడైనా కాంగ్రెస్ పోటీ చేస్తే, అక్కడ ఎంఐఎం అభ్యర్థులు ప్రత్యక్షం అవుతారు. వాళ్లంతా అక్కడ బీజేపీ అభ్యర్థులకు సాయపడడానికి వస్తారు. ఈ ఎంఐఎం వాళ్లకు డబ్బులు కూడా బీజేపీనే ఇస్తుంది. అందుకే ఎంఐఎం బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు ఒకటే శక్తి. తెలంగాణలో బీజేపీ టైర్లు

..మిగతా 2 లో



# సీఎం కేసీఆర్ రాజశ్యామల యాగం

- ఎన్నికల ముందు గులాబీ బాస్ సెంటి మెంట్..
- ఫామ్ హౌజ్‌లో 3 రోజుల పాటు జరుగనున్న యాగాలు
- విశాఖ శారదా పీఠాధిపతుల ఆధ్వర్యంలో పూజలు
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ కీలక నేతలు

# బీజేపీకి వివేక్ గుడ్ బై

- ఎన్నికల వేళ గట్టి ఎదురుదెబ్బ
- కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ
- రాహుల్ సమక్షంలో చేరిక

**ఇదేనిజం, హైదరాబాద్:**

తెలంగాణలో బీజేపీకి షాక్ తగిలింది. మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఆ పార్టీకి రిజైన్ చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరారు. శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో వివేక్, ఆయన కుమారుడు వంశీ ఆ పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, వివేక్ మీడియాతో మాట్లాడారు. భారాసను గద్దె దింపే శక్తి కాంగ్రెస్‌కు ఉందని వివేక్ నమ్మారని.. ఆయన చేరికతో తమ పార్టీకి వెయ్యి ఏనుగుల బలం వచ్చిందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వివేక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను భారాస నెరవేర్చలేకపోయిందన్నారు. కేసీఆర్ కుటుంబం వారి ఆకాంక్షల మేరకే పనిచేస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌ను గద్దె దింపాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పారు. టికెట్ అనేది అంత ముఖ్యమైన విషయం కాదని ఈ సందర్భంగా వివేక్ వ్యాఖ్యానించారు.





# రైతుల కోసమే కామారెడ్డికి కేసీఆర్

- మంత్రి కేటీఆర్

**విశాలభారతి, కామారెడ్డి:** కామారెడ్డి నియోజకవర్గం గురించే రాష్ట్రం మొత్తం చర్చ జరుగుతోందని రాష్ట్ర మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లా బిక్కనూరులో జరిగిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎందుకు కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని చర్చ జరుగుతోందన్నారు. కామారెడ్డి రైతుల కల నెరవేర్చడానికే ఆయన పోటీ చేస్తున్నారని తెలిపారు.

''ఈనెల 9న కేసీఆర్ నామినేషన్ వేయబోతున్నారు. నామినేషన్ రోజు వచ్చే ప్రజలను చూసి ఇతర పార్టీలవాళ్లు పోటీ చేసేందుకే భయపడాలి. భాజపా ఇచ్చే చాక్లెట్లకు ఆశ పడొద్దు.. భారాస ఇచ్చే బిర్యానీ తినండి. ఇతర పార్టీలు డబ్బులు ఇస్తే తీసుకోండి.. ఓటు మాత్రం భారాసకే వేయాలి. తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియాను బలిదేవత అని రేవంత్‌రెడ్డే అన్నారు. రాహుల్ చెప్పినట్టు దొరలకు, ప్రజలకు మధ్య పోరాటమిది. దిల్లీ దొరలకు.. గల్లీ ప్రజలకు మధ్య ఎన్నికల పోరాటం జరుగుతోంది. దిల్లీ అహంకారం, దిల్లీ దొరలతో కొట్లాడటం మాకు కొత్త కాదు. తెలంగాణ ఇస్తామని 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కు 55 ఏళ్ల అవకాశం ఇస్తే ఎందుకు కరెంటు, నీళ్లు ఇవ్వలేదు'' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# బీజేపీలో చేరికల జోష్..

- కమలం గూటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ అసంతృప్తనేతలు
- వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, చలమల కృష్ణారెడ్డి పార్టీలో చేరిక
- కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కిషన్‌రెడ్డి

**విశాల భారతి, హైదరాబాద్:**

రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది తెలంగాణ బీజేపీలో ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీ సీనియర్‌నేతలు వివిధ కారణాలు చూపుతూ వరుసగా పార్టీ వీడుతుండగా.. మరో పక్క ఇతర పార్టీల్లో టికెట్లు రాని నేతలు వరుసగా పార్టీలో చేరుతున్నారు. బుధవారం బీజేపీ రాష్ట్రనాయకులు వివేక్, రాకేశ్‌రెడ్డి పార్టీని వీడగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరారు. ఆ పార్టీల్లో ఎమ్మెల్యే టికెట్లు ఆశించి భంగపడ్డ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, చలమల కృష్ణారెడ్డి, రాథోడ్ బాపురావు కమలం కండువా కప్పుకున్నారు. ముందుగా ఎల్లారెడ్డి కాంగ్రెస్ నేత వడ్డేపల్లి సుభాష్ రెడ్డి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో ఎల్లారెడ్డి టికెట్ ఆశించి సుభాష్‌రెడ్డి భంగపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి టికెట్ మదన్ మోహన్ కి ఇవ్వడంతో ఆయన బీజేపీలో చేరారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సుభాష్ రెడ్డి.. గతంలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అలాగే జహీరాబాద్ కాంగ్రెస్ నేత బాణాల లక్ష్మారెడ్డి కూడా బీజేపీలో చేరారు.

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కీలక నేత పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీ కండువాను కప్పుకున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించినా.. చివరకు పాల్వాయి స్రవంతికి పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడంతో ఆమె గెలుపు కోసం కృషి చేశారు. ప్రస్తుతం జరగనున్న సాధారణ ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ టికెట్ తనకే వస్తుందని భావించిన చివరి నిమిషంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయనకే అధిష్టానం టికెట్ కేటాయించింది. దీంతో తీవ్ర అసంతృప్తికి



గురైన కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అంతేకాకుండా మునుగోడు బరిలో తప్పక నిలబడుతానని ఆయన అనుచరులకు మీడియా ముఖంగా తెలిపారు. చివరకు బీజేపీ పార్టీ ముఖ్య నాయకులతో చర్చలు జరిపి మునుగోడు టికెట్ కేటాయింపు హామీతోనే ఢిల్లీలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు సమాచారం.

ప్రస్తుతం జరగనున్న సాధారణ ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ టికెట్ తనకే వస్తుందని భావించిన చివరి నిమిషంలో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయనకే అధిష్టానం టికెట్ కేటాయించింది. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అంతేకాకుండా మునుగోడు బరిలో తప్పక నిల్చుంటానని ఆయన అనుచరులకు మీడియా ముఖంగా తెలిపారు. చివరకు బీజేపీ పార్టీ

..మిగతా 2 లో

# గద్వాల్ లో పోటీ చేయడం లేదు

- డీకే అరుణ క్లారిటీ
- బీసీ అభ్యర్థికి సపోర్ట్ చేస్తానంటూ ప్రకటన



**విశాలభారతి, హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే సీనియర్ నేతలైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ లో చేరారు. ఇక బీజేపీలో మరో కీలక నాయకురాలైన డీకే అరుణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించారు. ఈ విషయం గురించి గత వారమే తన నిర్ణయాన్ని ప్రకటించిన డీకే అరుణ.. ఇవాళ మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే అభ్యర్థుల ప్రకటన, ప్రచారంలో వెనుకబడ్డ బీజేపీకి డీకే అరుణ నిర్ణయం కూడా షాకిచ్చింది.

తెలంగాణలో కొన్ని నెలల కిందటి వరకు కూడా బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీయేనన్నట్లు పరిస్థితి ఉండేది. ఆ తర్వాత రేసులోకి కాంగ్రెస్ రాగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ లతో పోలిస్తే బీజేపీ బాగా వెనకబడి పోయింది.ఒకవైపు సీనియర్ నేతలు వరుసగా పార్టీ వదిలి కాంగ్రెస్ లో చేరుతుంటే, మరోవైపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సరైన అభ్యర్థులు లేక జనసేనతో పొత్తు పెట్టుకునే స్థాయికి బీజేపీ దిగజారింది. పరిస్థితి ఇలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని తాజాగా బీజేపీ సీనియర్ నేత డీకే అరుణ వెల్లడించారు. ఈ మేరకు అధిష్టానానికి తన నిర్ణయం కూడా తెలియజేశారు. సరైన అభ్యర్థులు దొరక్క బీజేపీ ఇబ్బంది పడుతున్న సమయంలో డీకే అరుణ తీసుకున్న నిర్ణయం బీజేపీకి షాకిచ్చింది.

కాగా, లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు డీకే అరుణ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా అంటే డీకే అరుణ స్థానంలో బీసీ అభ్యర్థిని బరిలోకి దించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది.





# సీఎం కేసీఆర్ రాజశ్యామల యాగం

**విశాల భారతి, హైదరాబాద్:**

తెలుగు రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక యాగాన్ని తలపెట్టారు. 'రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం' గా దీనికి నామకరణం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద మూడు రోజులపాటు ఈ యాగం చేయనున్నారు. విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల ఆధ్వర్యంలో బుధవారం ఈ రాజశ్యామల యాగానికి అంకురార్పణ జరిగింది.

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి కోసమే కేసీఆర్ రాజశ్యామల యాగం నిర్వహిస్తున్నారని స్వరూపానందేంద్ర స్వామి చెప్పారు. ఈ యాగం మహా శక్తివంతమైనదని తెలిపారు. రాజులతో పాటు సామాన్యులను అనుగ్రహించే అమ్మవారు రాజశ్యామల అని పేర్కొన్నారు. మహాభారతం చదివిన జ్ఞాని, హైందవతత్వం పరిపూర్ణంగా తెలిసిన గొప్ప నేత సీఎం కేసీఆర్ అంటూ ప్రశంసలు కరిపించారు. రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలనే ఈ యాగం చేపట్టారని తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి రాజశ్యామల అనుగ్రహం ఉండాలని ఆశీస్సులు అందించారు.

తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన పండితుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఈ యాగం జరుగుతుంది. గోపూజ అనంతరం కేసీఆర్ దంపతులు యాగశాల ప్రవేశం చేశారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసనతో యాగానికి అంకురార్పణ జరిగింది. కేసీఆర్ దంపతులతో స్వరూపానందేంద్ర స్వామి యాగ సంకల్పం చెప్పించారు. విశాఖ శ్రీ శారదాపీఠ అధిష్ఠాన దైవం రాజశ్యామల అమ్మవారికి స్వరూపానందేంద్ర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారిని వనదుర్గ అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాగం నిర్విఘ్నంగా కొనసాగాలని ముక్కోటి దేవతలను ప్రార్థిస్తూ అస్త్ర రాజార్చన, కర్మరీయ స్థాపన నిర్వహించారు. యాగంలో పాల్గొనే పండితులు, రుత్విక్కులకు కేసీఆర్ దంపతులు దీక్షా వస్త్రాలను స్వయంగా అందించారు. అఖండ స్థాపన అనంతరం అగ్నిమథనం చేసి యాగశాలలో అగ్నిని ప్రతిష్ఠించారు. 3 రోజుల పాటు జరగనున్న ఈ యాగంలో రెండోరోజు వేదపారాయణలు, హోమం తదితర క్రతువులు నిర్వహిస్తారు. చివరిరోజు పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుంది.

తెలుగు రాష్ట్రాలు సర్వతోముఖాభివృద్ధి చెందాలని, సస్యశ్యామలంగా కళకళలాడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ యాగాన్ని తలపెట్టారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. రాజశ్యామల యాగం విశాఖ శ్రీ శారదాపీఠానికి ప్రత్యేకమని చెప్పారు. యాగంలో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్, ఎంపీ నామా నాగేశ్వర్ రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.




# ఎంఐఎంకు బీజేపీ ఫండింగ్

**మొదటిపేజీ తరువాయి**

పంచర్ చేసినట్లుగానే కేంద్రంలో కూడా బీజేపీ టైర్లు పంచర్ చేస్తాము. ఇక్కడ తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ గఢ్‌లో కూడా గెలవబోతున్నాం. తర్వాత కేంద్రంలోనూ గెలుస్తాం. అందరం కష్టపడి ఇక్కడ బీఆర్ఎస్‌ను ఓడిద్దాం. జనరల్ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం'' అని రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ కోసం ప్రజలు కలలుగన్నారని.. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత ఒక కుటుంబానికే మేలు జరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఉద్యోగాలు, పదవులు అన్నీ ఒకే కుటుంబానికి దక్కాయన్నారు. ప్రస్తుతం దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ మధ్య పోటీ నడుస్తోందన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి పేదల భూములను లాక్కున్నారు. ఈ పోర్టల్ ద్వారా 20 లక్షల మంది రైతుల భూములు లాక్కున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములనూ లాక్కున్నారు. ఓబీసీని ముఖ్యమంత్రిని చేస్తానని భాజపా చెబుతోంది. రెండు శాతం ఓట్లు వచ్చే భాజపా ఓబీసీని సీఎం ఎలా చేస్తుంది? భాజపా మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి. రాష్ట్రాభివృద్ధి కోసం మహిళలు ఎంతో కష్టపడుతున్నారు. రాష్ట్రం కోసం, కుటుంబం కోసం కష్టపడే మహిళలకు న్యాయం జరగాలి.' అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**ఈ శతాబ్దంలోనే 'కాళేశ్వరం ప్రాజెక్ట్' భారీ స్కామ్**

- షాద్ నగర్ కార్నర్ మీటింగ్ లో రాహుల్ గాంధీ
- వీర్లపల్లి శంకర్ ను గెలిపించాలని రాహుల్పిలుపు

**షాద్ నగర్ , విశాల భారతి:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక నియంతలా పాలన కొనసాగిస్తున్నారని దేశంలో ఏ ప్రాజెక్టులో జరగని అవినీతి కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిందని, కేసీఆర్ కుటుంబం లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాహుల్ గాంధీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రాగానే కేసీఆర్ ప్రభుత్వం చేసిన దోపిడీ సొమ్ము ప్రజలకిస్తామన్నారు. కంప్యూటరైజేషన్ పేరుతో ధరణిలో భారీగా దోపిడీ జరిగిందని రాహుల్ గాంధీ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా దోపిడీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన కాళేశ్వరం ఏటీఎం అని ఓ పోస్టర్ చూపించారు.ఈ శతాబ్దంలో ఇదే అతిపెద్ద స్కాం అని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలోని మహిళలకు నెలకు రూ.2500 జమ చేస్తామని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2500తో పాటు 500కే సిలిండర్ వస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ కనుక అధికారంలోకి వస్తే మహిళలకు బస్సుల్లో ప్రయాణం ఉచితమని రాహుల్ గాంధీ మరోసారి పునరుద్ఘాటించారు. ఎక్కడికైనా వెళ్లేందుకు బస్సు చార్జీలకే రూ. 1000- 1500 ఖర్చు అవుతుందని ఆ ఖర్చుల బాధలను తగ్గించేందుకు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తనపై 24 కేసులు పెట్టాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వాళ్లు దేశాన్ని విభజించాలని చూస్తే.. నేను మాత్రం దేశాన్ని కలిపి ఉంచాలని చూస్తానని ప్రకటించారు. ధరణితో 25 లక్షల మంది రైతుల భూములను దోచుకున్నారని ఆయన ఆరోపించారు. సర్కార్ నాకు ఇచ్చిన ఇళ్లను కూడా నరేంద్ర మోదీ లాక్కున్నారని ఆయన అన్నారు. భారతదేశంలో కులగణన జరగాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓబీసీలకు అధికారాన్ని ఇవ్వడానికి బీజేపీ, బీఆర్ఎస్ లు నిరాకరిస్తున్నాయని అందుకే బీసీ కుల గణనకు ఆ పార్టీలు ఒప్పుకోవడం లేదని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కులగణన చేపడతామని ప్రకటించారు. అదేవిధంగా కేంద్రంలో అధికారం చేపట్టగానే హిందూస్థాన్ అంతా కులగణన చేస్తామని రాహుల్ గాంధీ వెల్లడించారు. వీర్లపల్లి శంకర్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిపించాలని రాహుల్ గాంధీ కోరారు. దేశంలో బిజెపి విద్వేషం రెచ్చగొడుతుండగా తాను మాత్రం ప్రేమను పంచుతున్నానని పదేపదే చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టి విక్రమార్క, వంశీచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, షాద్నగర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, జెడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీలో చేరికల జోష్..

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్య నాయకులతో చర్చలు జరిపి మునుగోడు టికెట్ కేటాయింపు హామీతోనే ఢిల్లీలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు సమాచారం.

**కేసీఆర్ రావొద్దని ప్రజలు ఫిక్స్ అయ్యారు- : ఈటల రాజేందర్**

కృష్ణారెడ్డి చేరిక సందర్భంగా ఎలక్షన్‌కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌మాట్లాడుతూ.. 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగిస్తుంది. ఒకరిద్దరు నేతలు మారుతూ ఉండొచ్చు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావొద్దని తెలంగాణ ప్రజలు ఫిక్స్ అయ్యారు. బీఆర్ఎస్ ను బంగాళాఖాతంలో కలపడం ఖాయం. కాంగ్రెస్ గత చరిత్ర తెలంగాణ ప్రజల కళ్ళ ముందు కనిపిస్తోంది. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కి పలుకుబడి, విశ్వాసం లేదు. కాంగ్రెస్ కి ఓటేసినా, బీఆర్ఎస్ కి ఓటు వేసినా ఒకటే అని ప్రజలు గ్రహించారు. అందుకే బీజేపీని గెలిపించాలి అన్న భావన ప్రజల్లో ఏర్పడింది" అని పేర్కొన్నారు.

# నేడు లేదా రేపు కాంగ్రెస్ థర్డ్ లిస్ట్

- వామపక్షాల ఆశలు ఆవిరి?
- మొత్తం స్థానాల్లో హస్తం పోటీ?



**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో గురువారం లేదా శుక్రవారం మిగిలిన కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా వస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ తెలిపారు. మొదటి విడతలో 55 మంది, రెండో విడతలో 45 మంది అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో తాను ఏ స్థానం నుంచి పోటీ చేయాలనేది సీఈసీ నిర్ణయం తీసుకుంటుందని షబ్బీర్ అలీ వెల్లడించారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియయా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్, సోనియాగాంధీ 6 గ్యారెంటీలను విడుదల చేశారని గుర్తు చేశారు.త్వరలో మైనారిటీ, బీసీ డిక్లరేషన్‌ను రాహుల్, ప్రియాంక చేతుల మీదుగా విడుదల చేస్తామని ప్రకటించారు. రూ.5వేల కోట్లతో మైనార్టీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. ముస్లిం రిజర్వేషన్ల పెంపు అంశంపై న్యాయపరంగా ముందుకెళ్లడమే కాకుండా, 4శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రక్షణ కల్పిస్తుందని చెప్పారు. మైనార్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ఈ సారి వామపక్షాలకు ఒక్క సీటు కూడా ఇచ్చే అవకాశం లేదని సమాచారం. దీంతో సీపీఐ, సీపీఎం సొంతంగా పోటీచేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

# ఈకేసీఆర్ తాంత్రిక పూజలు చేస్తున్నడు..

- ఆయనకు ప్రజలపై నమ్మకం లేదు
- అందుకే వశీకరణను నమ్ముతడు
- ఇతరుల నాశనం కోరే పూజలు ఫలించవ్
- బీజేపీ నేత బండి సంజయ్ హాట్ కామెంట్స్



**విశాల భారతి, హైదరాబాద్:**

ముఖ్యమంత్రి కేసీఆర్ నిమ్మకాయలు పెట్టి తాంత్రిక పూజలు నిర్వహిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ కు జనం మీద కానీ, వారు వేసే ఓట్లపై కానీ నమ్మకం లేదని, అందుకే వశీకరణను నమ్ముకున్నాడని వ్యాఖ్యానించారు. పూజలు చేస్తే తప్పు లేదని, అయితే అవి జనహితం కోసం చేస్తే ఫలిస్తాయని వెల్లడించారు. అంతేకానీ ఇంకొకరి నాశనం కోసం చేసే పూజలు ఫలించవని పేర్కొన్నారు. మోటార్లు మునిగిపోయినా, మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయినా, అన్నారం లీక్ అవుతున్నా ముఖ్యమంత్రి మాట్లాడలేదని సీఎం కేసీఆర్ పై విమర్శలు చేశారు. దేశం మొత్తం తిరిగి కాళేశ్వరం గురించి గొప్పలు చెప్పుకున్నారని, నదులకు నడకలు నేర్పిన నేత అని చెప్పుకున్నారని ఆయన ఎద్దేవాచేశారు. నదిలో ఇసుక ద్వారా వేల కోట్ల దోపిడీ చేశారని బండి ఆరోపణలు చేశారు. లేకేజీ, పగుళ్ళ విషయంలో సీఎం స్పందించకపోవడం దారుణమన్నారు. అసెంబ్లీలో టోపీ పెట్టుకుని, కర్ర పట్టుకుని ప్రొజెక్టర్ చూపిస్తూ చెప్పిన సీఎం కేసీఆర్, ఇప్పుడు ఎందుకు నోరు విప్పడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు, కమీషన్లపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్ట్ నాణ్యతపై లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. తాంత్రిక పూజల ద్రవ్యాలు కలపడం కోసమో, కాంట్రాక్టర్ నుంచి కమీషన్ల కోసమో సీఎం.. ప్రాజెక్ట్ దగ్గరకు వెళ్తారు తప్ప నాణ్యత పరిశీలించడం కోసం కాదని ఫైరయ్యారు. నాణ్యత లోపం కారణంగానే ప్రాజెక్టు కుంగిపోయిందని, తెలంగాణలో చాలా మంది ఇంజనీర్లు ఉన్నా.. కేసీఆర్ ఎవరి మాట వినలేదని బండి విరుచుకుపడ్డారు. సీఎం కేసీఆర్.. రైతులకు క్షమాపణ చెప్పిన తర్వాతనే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కుంగిపోవడం.. విద్రోహ చర్య అంటున్నారని, అయితే వైఫల్యం ఎవరిది? అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు.

# ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నా

– ఇస్తారని భావిస్తున్నా: రాథోడ్ బాపూరావు



**విశాల భారతి, హైదరాబాద్:**

తనకు బీజేపీ.. ఆదిలాబాద్ పార్లమెంట్ టికెట్ ఇస్తుందని ఆశిస్తున్నానని, పార్టీ కూడా తనకు ఇస్తుందని భావిస్తున్నానని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. ఢిల్లీలో ఆయన బీజేపీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. ఆదిలాబాద్ వంటి వెనుకబడిన జిల్లాకు చెందినవాడినని, ఈ జిల్లాకు చెందిన ముగ్గురు ట్రైబల్ ఎమ్మెల్యేలకు కేసీఆర్ టికెట్లు ఇవ్వలేదని ఆయన విమర్శలు చేశారు. కనీసం ఆయన్ను కలిసేందుకు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదని ఆయన విమర్శలు చేశారు. బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావును గెలిపిస్తామని, తన కేడర్ తనతోనే ఉందని బాపూరావు వెల్లడించారు.

# వివేక్ వెళ్లినా.. బీజేపీ కి నష్టం లేదు..

- మేనిఫెస్టోలో మార్పులు, చేర్పులు ఉంటయ్
- జనసేనతో పొత్తులపై చర్చలు జరుగుతున్నయ్
- నవంబర్ 3 నుంచి ప్రచారం ఉధృతం చేస్తం
- కర్ణాటకలో 'తెలంగాణ ఎలక్షన్ టాక్స్'
- కాంగ్రెస్ వసూళ్లకు పాల్పడుతోంది
- బీజేపీ స్టేట్‌చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**విశాల భారతి, హైదరాబాద్:**

మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి బీజేపీ వీడిపోతే తమకు వచ్చే నష్టమేమీ లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వివేక్ తయారుచేసిన మేనిఫెస్టోపై చర్చలు జరుగుతున్నాయని, మార్పులు, చేర్పులు ఉంటాయని ఆయన వెల్లడించారు. ఢిల్లీలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు చేరిక అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీది క్యాడర్ బేస్డ్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం పార్టీని వదిలిపోయారని ఆయన విమర్శలు చేశారు. రాష్ట్రంలో అనేక రకాల అవినీతి ఆరోపణలు ఉన్న, మాఫియా వ్యవస్థలను పెంచి పోషిస్తున్న వారికి కేసీఆర్ టికెట్స్ ఇచ్చారని, అదే ఎలాంటి ఆరోపణలు లేని, నిజాయితీగా పనిచేస్తున్న గిరిజన బిడ్డలకు ఇవ్వలేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. మిగిలిపోయిన 66 మంది అభ్యర్థుల ఎంపికపై చర్చ జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. నవంబర్ 3వ తేదీ నుంచి ప్రచారం ఉధృతంగా చేస్తామన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీపై పూర్తి వ్యతిరేకత ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే కర్ణాటకలో మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ గురించి అక్కడి రైతులు స్వయంగా తెలంగాణకు వచ్చి చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ 'తెలంగాణ ఎలక్షన్ టాక్స్' పేరిట వసూళ్లకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. చెన్నై సహా వివిధ మార్గాల ద్వారా డబ్బులు తెలంగాణకు పంపిస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఎలా దోపిడీ చేస్తుందో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వెల్లడించారు. జనసేనతో సీట్ల సర్దుబాటుపై చర్చ జరుగుతోందని, త్వరలోనే క్లారిటీ వస్తుందన్నారు.

# బీజేపీకి బిగ్ ఝలక్..

- రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డి రాజీనామా
- క్రమశిక్షణకు మారుపేరు కాదు.. అది లేని పార్టీ బీజేపీ
- బీజేపీ అగ్రనేతలంతా అమ్ముడుపోయారని కామెంట్

**విశాల భారతి, హైదరాబాద్:**

తెలంగాణ ఎన్నికలు సమీపిస్తున్నా కొద్ది బీజేపీ సీనియర్ లీడర్లు ఒక్కొక్కరుగా పార్టీకి గుడ్‌బై చెప్తున్నారు. ఇప్పటికే బుధవారం ఉదయమే ఆ పార్టీ నుంచి పెద్దపల్లి వివేక్ రాజీనామా చేశారు. ఆయన బాటలోనే అదే రోజు సాయంత్రం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డి కూడా రాజీనామా చేశారు. ఈ అనూహ్య పరిణామాలతో బీజేపీ క్యాడర్ అయోమయంలో పడింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ టికెట్ వస్తుందని ఆశించిన రాకేశ్‌రెడ్డికి పార్టీ హైకమాండ్‌మొండిచేయి చూపించింది. దీంతో ఆయన తీవ్ర కుంగుబాటుకు లోనయ్యారు. దానికి తోడు పార్టీ హైకమాండ్‌నుంచి కనీసం పలకరింపు, ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆయన పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు.

**బీజేపీకి సిద్ధాంతం లేదు: రాకేశ్‌రెడ్డి**

బీజేపీ అంటే క్రమశిక్షణ , సిద్ధాంతాలు గల పార్టీ అంటారని, కానీ ప్రస్తుతం పార్టీలో ఎలాంటి సిద్ధాంతం లేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి విమర్శించారు. బుధవారం హనుమకొండలో రాకేశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ''బీజేపీ అగ్రనేతలంతా డబ్బులకు అమ్ముడుపోయారు. అందుకే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. అసమర్థులకు టికెట్ ఇచ్చారు. బీజేపీలో ఉండి ఎన్నో సేవలు సేవలు చేశాను. నా సేవలు పార్టీ గుర్తించలేదు. నా కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తాను. ఇండిపెండెంట్‌గా పోటీ చేసేది లేనిది త్వరలోనే చెప్తాను. పొమ్మనలేక పొగపెట్టినంత పనిచేశారు. అందుకే పార్టీ వీడుతున్నాను. త్వరలోనే నా కార్యాచరణ ప్రకటిస్తాను'' అని రాకేశ్ రెడ్డి తెలిపారు. అయితే రాకేశ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే ఆయనను కొంతమంది కాంగ్రెస్‌నేతలు సంప్రదించినట్లు తెలుస్తోంది.

# ఒకరిద్దరు లీడర్లు పార్టీ మారొచ్చు

- బీఆర్ఎస్ ను బంగాళాఖాతంలో కలిపేస్తం
- బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్‌ఈటల రాజేందర్



**విశాల భారతి, హైదరాబాద్:**

ఎన్నికల సమయంలో ఒకరిద్దరు నేతలు పార్టీలు మారుతూ ఉండొచ్చని, కానీ తెలంగాణ ప్రజలు మాత్రం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావొద్దని ప్రజలు ఫిక్స్ అయ్యారని ఈటల రాజేందర్ అన్నారు. ఢిల్లీలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే ప్రజలు బతికి బట్ట కట్టరనే అభిప్రాయంతో ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు. బీఆర్ఎస్ ను బంగాళాఖాతంలో కూల్చడం ఖాయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ గత చరిత్ర తెలంగాణ ప్రజల కళ్ళ ముందు కనిపిస్తోందని చురకలంటించారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కి పలుకుబడి, విశ్వాసం లేదని వెల్లడించారు. కాంగ్రెస్ కు ఓటేసినా, బీఆర్ఎస్ కి ఓటు వేసినా ఒకటే అని ప్రజలు గ్రహించారని, అందుకే ప్రజలు బీజేపీని గెలిపించాలని భావిస్తున్నారన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
4
గురువారం, 02.11. 2023
హైదరాబాద్




## సామ్రాజవాదాన్ని ఖండించండి

- బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం మండల కార్యదర్శి

**నడిగూడెం విశాలభారతి:** సామ్రాజవాదాన్ని ఖండించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, వార్డు మెంబర్ షైక్ లతిబాబు, డివైఎఫ్ఐ నాయకులు నోసిన అంజి, రెంటాల శ్రీను, గోలి చెన్నమ్మ, రెంటాల మంగమ్మ, వీరయ్య, కృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తిని విమర్శిస్తే సహించం

- మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి
- హోదాని మరిచి మాట్లాడడం సరికాదు
- ఎమ్మెల్యే పై విమర్శలను ఖండించిన నాయకులు

**చిట్యాల విశాలభారతి:** నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ని విమర్శిస్తే సహించేది లేదని చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు కట్టంగూర్ ఎన్నికల ప్రచారంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ని అసభ్య పదజాలంతో విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రభుత్వ



సంక్షేమ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నా అంటూ భరోసా ఇస్తూ కుల మతాలకి అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే లింగయ్య అని అన్నారు. విద్యాసాగర్ కి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించిన బిఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీలో చేరి హోదాని మర్చిపోయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైన పద్ధతి కాదని వెంటనే మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని అలాగే చట్టపరమైన చర్యలను తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలకు దిగితే సహించేది లేదని తక్షణమే క్షమాపణలు చెప్పకపోతే నియోజకవర్గం లో నిరసనలతో అడుగడుగునా అడ్డగిస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను దూషించడం దుర్మార్గమైన చర్యని ఇలాంటి వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని ఇలాంటి నీచ రాజకీయాలనీ ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య,కౌన్సిలర్ కోనేటి కృష్ణ, సింగల్ విండో వైస్ చైర్మన్ మేండే సైదులు, కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ముబీన్, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్, నాయకులు జామండ్ల శ్రీనివాస్ రెడ్డి, రుద్రవరం యాదయ్య, కోనేటి ఎల్లయ్య, చోల్లేటి శ్రీను,పాల బిక్షం, నేలపట్ల సంతోష్,పాల ఊషయ్య, కమ్మంపాటి నర్సింహా, గండమల్ల శంకర్, జిట్ట శేఖర్,వల్లమల్ల యాదగిరి, వెలిమినేటి రవీందర్ రెడ్డి, జోగు శ్రీకాంత్, చిన్నపాక నాగరాజు, చెరుకు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బందు బాధితురాలు న్యాయం జరగాలి

- ఎమ్మెల్యే పిఏపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి
- దళితసంక్షేమసంఘం డిమాండ్

**భద్రాచలం విశాల భారతి:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద దళితురాలైన వాజేడు మండలం చెరుకురు గ్రామానికి చెందిన వేల్పుల ఉదయలక్ష్మి దళిత బంధు కోసం ఎమ్మెల్యే పిఏకి రెండు లక్షలు ఇచ్చానని నాకు నా డబ్బులు ఇవ్వకుండా నన్ను ఇబ్బందులు పెడుతున్నారని మీడియా ముఖంగా ఆవేదన పడడం జరిగిందన్నారు. నిరుపేద దళితురాలైన వేల్పుల ఉదయలక్ష్మికి న్యాయం చేయాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గం కేంద్రంలో జరిగిన సమావేశంలో ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ మొదటి విడత దళిత బందులో నిరుపేద దళితులకు అన్యాయం జరిగిందని అన్నారు. అదేవిధంగా రెండో విడత దళిత బందులో కుడా ఎంతోమంది నిరుపేద దళితులు పుస్తెలతాళ్ళు ,ఇల్లులు,బంగారం తాకట్లు పెట్టి అప్పులు చేసి దళారులకు డబ్బులు ఇచ్చి వందల మంది దళితులు మోసపోవడం జరిగిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎటువంటి రాజ్యాంగ పరమైన హక్కులు లేకుండా, చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఉపాధి లేక దుర్భరమైన జీవితం గడుపుతుంటే, దళిత బంధు మా జీవితాలలో వెలుగు నింపుతుందని అనుకుంటున్న సమయంలో డబ్బులు తీసుకొని కూడా మోసం చేయడం దారుణం అని అన్నారు. నియోజకవర్గంలో ఇంకా వందలమంది దళితబందు భాదితులు ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న దళిత ప్రజలందరూ గమనించాలనీ మనల్ని ఎవరు మోసం చేస్తున్నారో ఆలోచన చేయాలనీ తక్షణం వేల్పుల ఉదయలక్ష్మికి న్యాయం జరగాలనీ, డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే పిఎపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలనీ లేని పక్షంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దళిత బంధు బాధితులందరినీ ఏకం చేసి ఈ నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు దళితబందులో అన్యాయానికి గురైన దళిత మహిళకు అన్ని రాజకీయ పార్టీలు,అన్ని ప్రజ సంఘాలు స్పందించి అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎం పౌలు, తగరం రాంబాబు, ఆవుల చిన్ని, పి చంద్రశేఖర్, సౌత్ ఇండియా చమార్ మూమెంట్ నాయకులు ఎం రోహిత్, ఎం మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలానికి స్పష్టమైన హామీ ఇచ్చిన అభ్యర్థికే మా మద్దతు

- ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్

**భద్రాచలం విశాలభారతి:** భద్రాచలం హరిత హోటల్ నందు ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం సమావేశం ప్రజా సంఘాల జేఏసీ ప్రోగ్రాం ఆర్గనైజర్ కనకం శ్రీమన్నారాయణ అధ్యక్షతన బుధవారం నాడు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సుధాకర్ రావు, అర్థ వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భూ విస్తీర్ణలో 8 మండలాలు సువిషాలమైన విస్తీర్ణం కలిగిన ప్రాంతంగా ఆదివాసి దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు వ్యాపార సమూహాలతో, వ్యవసాయ సాగు బడికి ఈ ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పేరుగాంచిన ప్రాంతంగా ఉన్నదనీ వారన్నారు. అంతేకాకుండా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలకు జీవన మనుగడకు కేంద్ర బిందువుగా వెలుగొందిందని అటువంటి భద్రాచలాన్ని విభజన అనంతరం భద్రాచలం రూరల్ మండలాలు అయినటువంటి కూనవరం, వీఆర్ పురం, చింతూరు , భద్రాచలం రూరల మండలాలు కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణం వరకు మిగిలిందని చెత్త పోసేందుకు కూడా భూమి లేకుండా చేశారని వారన్నారు అందుకనే ప్రజాసంఘాల జేఏసీ ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని భద్రాచలం అభివృద్ధిపై ఇప్పటివరకు అనేక రాజకీయ పార్టీ ఎమ్మెల్యేలు అనాలోచిత నిర్ణయాల వలన భద్రాచలం పూర్తిగా నష్టపోయిందని అన్నారు. ఈనెల జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు భద్రాచలం నియోజకవర్గం సమస్యలపై స్పష్టమైన హామీ ప్రకటించిన వారికిఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పెట్టం రాజు,కనకం రాంప్రసాద్, కొమ్ము శ్రీనివాస్, పూస శ్రీనివాస్, చీదరగడ్డ శేఖర్, బొక్క పున్నయ్య, గాడిద రాఘవులు , కోగిల గాంధీ, తదితరులు పాల్గొన్నారు



## గడపగడపకు బిఆర్ఎస్

**చౌటుప్పల్ విశాల భారతి:** పార్టీ ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కొరకు చౌటుప్పల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మండలంలోని మల్కాపురం గ్రామంలోని 69 70 71 బూతులలో గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు తధ్యమని ప్రజలు టిఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాసరావు ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు ఈ మస్తాన్ బాబు రామలింగేశ్వర స్వామి కమిటీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ రైతుబంధు సమితి కమిటీ చైర్మన్ బోయిని లింగస్వామి గ్రామ ప్రధాన కార్యదర్శి మహంకాళి పృధ్వి వార్డ్ మెంబర్స్ మరియు సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో చేరికలు

**పాలకుర్తి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. బుధవారం పర్వతగిరిలోని మంత్రి నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం ముత్తారం గ్రామం గుట్టకింది తండాకు చెందిన 10 మంది కాంగ్రెస్ నాయకులు, లక్ష్మినారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సమ్మన్న, సోమయ్య, యాదగిరి తదితరులు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన 10 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరగా.. తొర్రూరు మున్సిపాలిటీ ఐదో వార్డు దుబ్బా తండాకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భూక్య మోహన్, సీతారం ఆధ్వర్యంలో 10 మంది, అలాగే 6వ వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు భూక్య దినేష్ ఆధ్వర్యంలో మరో 10 మంది బీఆర్ఎస్ లో చేరారు. అలాగే మహిళా నాయకురాలు భూక్య బన్ని ఆధ్వర్యంలో 10 మంది బీఆర్ఎస్ లో చేరగా.. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే తనను గెలిపిస్తాయని అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసే ఇతర పార్టీలవాళ్లు తమ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తన కోసం, పార్టీ గెలుపు కోసం పని చేయాలని, ఎమ్మెల్యేగా గెలిచాక పార్టీలో చేరినవారి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలి

**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తింపును ఈసీ వెంటనే రద్దు చేయాలంటూ ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ హాజరైనారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెదక్ ఎంపీ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి మీద అత్యాయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గతంలో హైదరాబాదులో మతకల్లోలు సృష్టించి కర్ఫ్యూలు విధించడం ఆ పార్టీకి పరిపాలి అని కావున కాంగ్రెస్ పార్టీ గుర్తింపును ఎన్నికల కమిషన్ రద్దు చేయాలని హత్యాయత్నం చేసిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి రైతు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్న బాలరాజు సర్పంచులు వెలువర్తి యాదగిరి చౌట వేణుగోపాల్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి కృష్ణ మహేష్ వెంకటేష్ శివ సురేష్ లింగం పాల్గొన్నారు.



## ఇజ్రాయిల్ దురహంకార దాడులు ఆపాలి

- పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలి

**సూర్యాపేట విశాలభారతి:** పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురంహంకార దాడులు వెంటనే ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మఅన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్, ప్రజానాట్య మండలి, పట్నంజిల్లా కమిటీల ఆధ్వర్యంలో నల్లాల బావి సెంటర్ లో పాలస్తీ నాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ వారికి సంఘీభావం తెలుపుతూ ప్లే కార్డులతోనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి అహంకార విధానాన్ని తీవ్రంగా ఖండించారు. పాలస్తీ నాపై జరుగుతున్న దాడిని మానవత కోణంలో చూస్తామా? రాజకీయ కురంలో చూస్తామా? అని అన్నారు. అక్కడ మహిళలు, పిల్లలు, వృద్ధులు చనిపోయారని, వారికి ప్రపంచమంతా సానుభూతి వ్యక్తం చేయాలన్నారు. పాలసీనపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలంటూ ఐక్య రాజ్యసమితిలో 140 దేశాలు తీర్మానం చేశాయని గుర్తు చేశారు. అయితే ఇందులో భారతదేశం పాల్గొనలేదని అన్నారు. గతంలో న్యాయం పట్ల, బాధితుల పక్షాన భారత్ నిలబడిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం వచ్చాక ఆ పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. అయితే పాలస్తీనా ఉనికి లేకుండా చేసేందుకు ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతుందని అన్నారు. బాధితుల పక్షాన నిలబడాలని, వారికి భారత ప్రజానికం సంఘీభావంగా ఉండాలని కోరారు. ఇజ్రాయిల్ అమానుషంగా గాజాపై దాడులు చేస్తుందని విమర్శించారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాల్పుల విరమణ చేయబోమంటూ ఇజ్రాయిల్ ప్రకటించడం దుర్మార్గమని విమర్శించారు. హ మా స్ ను పెంచి పోషిస్తున్న ఇప్పుడు దాన్ని అంతం చేయాలనుకుంటుందని చెప్పారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, పట్నం జిల్లా కన్వీనర్ జిల్లా పల్లి నరసింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్, ఆవాస్ జిల్లా కార్యదర్శి షేక్ జాంగిర్, సిఐటియు జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్, దోసపాటి శీను, పిండిగ గోపి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**చౌటుప్పల్ విశాల భారతి:** మండలం దండు మల్కాపురం గ్రామానికి చెందిన 6 వార్డు సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ చౌటుప్పల్ ఎంపీపీ తాండూర్ వెంకటరెడ్డి జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ మేరకు దేప శ్యామ్ సుందర్ ముదిరాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. తదనంతరం శ్యామ్ సుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరింస్థామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకురావడం లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు క్షేత్రస్థాయి నుండి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట సుమారు 20 మందికి మందికిపైగా కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుకుంటా రాజు గౌడ్ వార్డు మెంబర్ విజయ్ కుమార్ చేపూరి మహేష్ మహంకాళి రాజేష్ కన్నా గౌస్ ఖాన్ గుడ్ల శేఖర్ చందుపట్ల సాయినేత దౌడీ లింగస్వామి గుండ్ల లింగస్వామి బుర్ర శివకుమార్ ముదిగొండ మహేష్ బుర్ర శ్రీకాంత్ పెంబర్ల శ్రీకాంత్ చిలువేరు సాయికుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా అడ్వకేట్ పొదిలప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు

**మోతె విశాల భారతి:** ప్రముఖ న్యాయవాది పోదిల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని మధుర హోటల్ లో బోర్రాజు మల్లయ్య, సామ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు గజమాల, శాలువాలతో పొదిల ప్రదీప్ కుమార్ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పొదిల ప్రదీప్ కుమార్ నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో ఆయుర్ ఆరోగ్యాలతో జీవించాలని అభిమానులు మనసారా కోరుకున్నారు. కార్యక్రమంలో పొదిలప్రదీప్ కుమార్ సతీమణిమాధవి,కుమారుడు ధనుష్, న్యాయవాదులు కంచర్ల సతీష్ కుమార్, దోరేపల్లి రమేష్, స్నేహితులు మట్టి పెల్లి సైదులు, హనుమాన్ సింగ్, సుజాత, కొంపెల్లి హరీష్, రాజు, పొదిల ప్రదీప్ కుమార్ అభిమానులు గుండాల మల్లయ్య, పాలకూరి సైదులు, బత్తిని రామన్న, పాలకూరి శీను, గుండాల సైదులు, బూడిద లింగయ్య, కొమ్ము క్రాంతి కుమార్,బత్తిని కనకయ్య, మాదురిరామాచారి, వీరబోయిన సైదులు, మాదురి ఎల్లా చారి, మూడు కృష్ణ, బొడ్డు రవి, కోల రవి, మండవ రాము, బొడ్డు వెంకట్, బట్టి పెల్లి ఉప్పలయ్యతదితరులు పాల్గొన్నారు.



## మమతని పరామర్శించిన దైద రవీందర్

**రామన్నపేట విశాలభారతి:** మండలం సిరిపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దోర్నాల యాదగిరి సతీమణి మమత కి గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దైద రవీందర్ ఇంటికి వెళ్ళి పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. రవీందర్ వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి,మాజీ చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం రామేశ్వరం , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిర్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కి ఓటు అభివృద్ధికి చోటు

- మోసపూరిత హామీలతో బీ.ఆర్.ఎస్ ఓటు రాజకీయాలు
- ఐక్యమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు



**కరకగూడెం విశాల భారతి :** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన బుధవారం నాడు మండల స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక లో ఒక్క ఓటు కూడా బిఆర్ఎస్ పార్టీకి రాదని గతంలో లాగానే మళ్లీ వచ్చే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ గడ్డమీద ఎగిరే జెండా కాంగ్రెస్ పార్టీ జెండా నేనని మీడియా పూర్వకంగా తెలిపారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మన నియోజకవర్గాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామని,కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని వారు అన్నారు. కాంగ్రెస్ ఓట్ల తో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే, తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్ది నట్టు కాంగ్రెస్ పార్టీని ప్రజలను మోసం చేశారని దీనిని నియోజకవర్గ ప్రజలు ఎంత మాత్రం మరచిపోరని దీనికి సమాధానం వచ్చే ఎన్నికల్లో చూపిస్తారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో భయం పట్టుకుందని అక్రమంగా సంపాదించిన డబ్బుతో నాయకుల్ని కొనుకుంటున్నారని,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత హామీలతో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నరని విమర్శించారు. నేడు దేశం అభివృద్ధి పతంలో పయనిస్తుందంటే కాంగ్రెస్ హయాంలో చేపట్టిన సంస్కరణలు అందుకు కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనతో అప్పుల పాలయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాం, లీక్ ల స్కామ్ తో రాష్ట్ర ప్రతిష్టను భ్రష్టు పట్టించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్నిదే అని ఏద్దేవ చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని మరొకసారి గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించారని అన్నారు.పినపాక నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. పినపాక నియోజకవర్గ ప్రజలకు మంచి రోజులు ఆసన్నమవుతున్నాయని, కాంగ్రెస్ పార్టీతోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు,రైతులకు, యువతకు మంచి భవిష్యత్తు ఉన్నదనీ, ఇచ్చిన ప్రతి ఒక్క మాట నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవ రెడ్డి, సమత్ భట్టుపల్లి సర్పంచ్ నియోజకవర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి, భద్రాద్రి జిల్లా సీనియర్ నాయకులు బొడా రమేష్, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్, కార్యకర్తలు,మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అమరుల ఆశయ సాధనకై ఉద్యమిదాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు

**మహబూబాబాద్ విశాల భారతి:** నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని కామ్రేడ్ శ్రీరంగదాసు కామ్రేడ్ మదవన్న స్మారక స్థూపాలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జెండాలు ఎగరవేయడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్నలు మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమంలో దున్నే వాడికే భూమి కావాలని దొరలు భూస్వాముల భూములు పంచాలని పేదవాడి రాజ్యం రావాలని నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యం కోసం సాగుతున్న పోరాటంలో అనేకమంది వీరులు నవంబర్ మాసంలోనే రాజ్యం చేత బూటకపు ఎన్కౌంటర్లు మాఫియా గుండాల చేత హత్యలు అనారోగ్యంతో మరణించిన వారు ఎక్కువ మంది ఉన్నారు. వారి ఆశయాలను పునికిపుచ్చుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్కరణ సభలను నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా మహబూబాబాద్ కామ్రేడ్ శ్రీరంగదాసన్న ఎమర్జెన్సీ కాలంలో బూటకపు ఎన్కౌంటర్లో హత్యగావించ బడ్డారు కామ్రేడ్ మాధవ్ అన్న విద్యార్థి దశ నుండి విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ అనారోగ్యంతో మరణించారు. వారి ఆశయం పీడిత రాజ్యం రావాలని దున్నేవాడి కే భూమి కావాలని లక్ష్యం కోసం సాగుతున్న ఉద్యమంలో మరణించారు. వారి ఆశయాలను పున్కిపుచ్చుకొని విప్లవోద్యమంలో తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని అదే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య, సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న, కామ్రేడ్ గుజ్జు దేవేందర్, డివిజన్ నాయకులు కామ్రేడ్ సామ పాపయ్య, తెలబోయిన లక్ష్మయ్య, బట్టు చైతన్య, పర్వత కోటేష్, బానోతు దేవేందర్, బోనగిరి మధు, కుక్కమూడి యాకయ్య, గుజ్జు కృష్ణవేణి మంద పద్మ ఎండి కవిత, సయ్యద్ నిజాముద్దీన్, అనిత, కల్పన, మునిత, ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడి అప్రజాస్వామికం

- కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఓటమి తప్పదని దాడి
- జఫర్‌గడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**జఫర్‌గడ్ విశాల భారతి :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బుధవారం జఫర్‌గడ్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు అన్నం బ్రహ్మరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ వారి ప్రోద్బలంతో దాడి చేసిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అసలు కాంగ్రెస్ అంటేనే కల్లోలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పాలనలో ఫ్యాక్షన్ ,హత్య ,హింసా రాజకీయాలు ఏ విధంగా జడలు విప్పి కరాల నృత్యం చేసాయో మనకు అందరికి తెలిసన్నారు .అధికారం కోసం అనేక అడ్డ దారులు తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి అది అందని ద్రాక్షేనని అర్థమైందన్నారు. చారిత్రాత్మకమైన తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో శాంతి యుతంగా నిర్వహించిన గొప్ప చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. ఈ దాడి విషయంలో చర్యలు తీసుకోవాలని పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి కార్యాలయంలో మెమొరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు ఎడ్ల వెంకట స్వామి,మండల పార్టీ అధ్యక్షులు పి.జయపాల్ రెడ్డి,జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, కడియం ఫౌండేషన్ సభ్యులు,జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్, పిఏసీఎస్ వైస్ చైర్మన్ నర్సింగం,ఎండీ. ముజిబ్, ఎంపిటీసీలు జ్యోతి రజిత యాకయ్య,శివయ్య వివిధ గ్రామాల సర్పంచ్లు గాదెపాక సువర్ణ అయోధ్య, పెద్ది రెడ్డి,అన్నెపు పద్మ అశోక్, మల్లయ్య, ఎంపిటీసీ దేవేందర్,వార్డ్ సభ్యులు కే.సారంగం గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్,కుల్ల రాజు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## గులాబీ జెండాను ఎగురవేయబోతున్నాం

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ విశాల భారతి:** దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఎఆర్ఎఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కోదాడ నియోజకవర్గ సర్పంచులు, ఎంపిటీసీలు, ఉప సర్పంచ్లు సమావేశంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల వేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రతిపక్ష పార్టీలు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేశాయి ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారు అని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు వాడల్లో తిరగకుండా చెయ్యాలి అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ గారి పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటునాన్నరని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు కోదాడలో మళ్ళీ భారీ మెజారిటీతో గులాబీ జెండ ను ఎగురవేయబోతున్నాం అని ఆయన తెలిపారు. అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయండి అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడానే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సుంకర అజయ్ కుమార్, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, తొగరు రమేష్, కాసాని వెంకటేశ్వర్లు, ఆయా మండలాల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, ఉప సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.



## గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా మారయ్య గౌడ్

**నూతనకల్ విశాల భారతి:** రాష్ట్ర అధ్యక్షులు విజయ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గౌడ జన హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతనకల్ మండల అధ్యక్షునిగా మారగాని మారయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఆ సంఘం నాయకులు తెలియజేశారు.ఉపాధ్యక్షునిగా మొగుళ్ళ వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రేసు విజయ్ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్గా మారగాన్ రమేష్ గౌడ్ ,కోశాధికారిగా గుండగాని రమేష్ గౌడ్ కార్యదర్శిగా కప్పల రమేష్ గౌడ్ లింగాల సతీష్ గౌడ్ సిహెచ్ రమేష్ గౌడ్ పులుసు వెంకన్న గౌడ్ ,చిత్తలూరు నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమం

- జైపాల్ యాదవ్

**విశాలభారతి,అమనగల్లు:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి టబీఆర్ఎస్ ఎంతో కృషి చేస్తుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందని తెలిపారు. తెలంగాణ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కడ్తాల గ్రామపంచాయతీ కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలకు చెందిన సుమారు 50 మంది యువకులు సందీప్ రెడ్డి, నార్లకంటి శేఖర్, మూడ వినయ్, సందీప్, శ్రీహరి,భరత్,గణేష్, శివప్రసాద్, శివలింగం, రాఘవేందర్, అరుణ్ కుమార్, సంజయ్, శివ, నరేష్,శ్రీకాంత్, మహేష్, సందీప్ లకు గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని, అభివృద్ధి యధావిధిగా కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ నే అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ,వార్డు సభ్యులు కేశని మహేష్, గ్రామ రైతు కోఆర్డినేటర్ నరసింహ, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్పతి నాయక్ నాయకులు లాయక్ అలీ,గంప శ్రీనివాస్,రమేష్ మహేష్ ,నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరికలు

**బాల్కొండ,విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్,అలాగే కమ్మర్ పల్లి మండలం హాసకొత్తూర్,నాగపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు, నాయకులు కాంగ్రెస్,బిఅర్ఎస్ పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్యే,బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరినా వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏలేటి అన్నపూర్ణమ్మని భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, కమ్మర్ పల్లి మండల అధ్యక్షుడు కట్ట సంజీవ్, రాజేందర్,సురేష్, ఆనంద్ కుమార్, సునీల్,నరేష్ బిజెపి నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు సంక్షేమం బిఆర్ఎస్ ధ్యేయం

**విశాలభారతి,అమనగల్లు:** అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలతో తెలంగాణ పరిగెడుతుందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. బుధవారం కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో కల్వకుర్తి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కు మద్దతుగా వైస్ ఎంపీపీ ఆనంద్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా, జిల్లా రైతు సమన్వయ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ వార్డు సభ్యులు మరియు స్థానిక నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ద్వారా అందించబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు అందించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా గ్రామాలు, పల్లెలు, తండాలు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిని సంతరించుకున్నాయని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని సంక్షేమ పథకాలను మాట తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అమలు చేస్తారని, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే మరొకసారి బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని స్థానిక శాసన సభ్యులు జైపాల్ యాదవ్ కు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు డైరెక్టర్ నర్సింహ్మా, వార్డు సభ్యులు బిక్షపతి, కేశని మహేష్,మాధారం గణేష్ గౌడ్ నాయకులు లాయక్ అలీ, గంప శ్రీనివాస్, రామచంద్రయ్య, చేగురి మహేష్, ఇర్షాద్, మహేష్, చెన్నయ్య, బిక్షపతి, పాండు, వెంకటేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ పింఛన్లు

- ఒకసారి అవకాశం ఇవ్వండి

**ఆర్మూర్, విశాలభారతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ పింఛన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు విజయభేరీ యాత్రలో భాగంగా బుధవారం మాయాపూర్ ఉమ్మేడ బాద్గుణ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, మహిళలు మంగళహారతులతో డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన అండగా ఉంటుందని గుర్తు చేశారు 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి పింఛను రుణమాఫీ వంటి పథకాలు ఉన్నవి కావున ఒకసారి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు , బిఆర్ఎస్ ప్రభుత్వంలో కార్యకర్తలకు మాత్రమే పథకాలు ఇస్తున్నారని విమర్శించారు, గ్రామస్థాయి నాయకులకు తయిలాలు ఇవ్వడం మరియు ఇతర పార్టీల నాయకులను బెదిరిస్తే తగిన గుణపాఠం చెబుదామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేష్ సీనియర్ నాయకులు దూడ వెంకటేష్, పెంట ఇంద్రుడు, పిప్పర సాయ రెడ్డి, బైండ్ల ప్రశాంత్, మోర్తాడ్ ముత్యం, మల్లు మురళి, నక్కల ముత్యం, ఆ ల్లెపు సురేష్ వివిధ గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## రాజకీయాలలోకి సేవ చేయడానికే వచ్చా

- హనుమండ్ల ఝాన్సీ యశస్వినీరెడ్డి

**విశాల భారతి రాయపర్తి:** 35 ఏళ్ళ క్రితం నుండే అమెరికాలో సంపాదించిన సంపాదంతోనే పార్టీలకతీతంగా ఇక్కడి ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టి అండగా నిలిచానని రాజకీయాలలోకి వచ్చింది సేవ చేయడానికి తప్ప దాచు కోవడానికో, దోచుకోవడానికో రాలేదని హనుమండ్ల జాన్సీ యశశ్విని రెడ్డి అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని పోతిరెడ్డి పల్లి, వాంకుడోతు తండా ,గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటా ఝాన్సమ్మ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వారికీ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు మహిళలు బతుకమ్మలు కోలాటాలతో.డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు .అనంతరం ఈ కార్యక్రమాన్నుద్దేశించి యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ నేను అమెరికాలో ఉన్నప్పటికీ ఇక్కడే పుట్టాను ఇక్కడే పెరిగాను. నా గతమంతా ఇక్కడే భవష్యత్తు అంతా ఇక్కడేనని నా శేష జీవితమంతా ప్రజాసేవకే అంకితమని తెలిపారు. ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చా నన్నాదరించి ఆశీర్వదించి గెలిపిస్తే ఐదేళ్లు మీకు అండగా ఉండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మేలు చేస్తానన్నారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురిచేసిన ఎవరు భయపడవద్దని మీకు అండగా నేనున్నానని అన్నారు . ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ రాష్టాన్ని ప్రకటించిన ఘనత ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీకే దక్కిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీల సంక్షేమ ఫలాలను అందిస్తామన్నారు. తెలంగాణాలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఖమ్మం లో జరిగిన బహిరంగ సభలో డిక్లరేషన్ చేసిందని గుర్తు చేసారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండే కష్టపడి నన్ను గెలిపిస్తే , ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం నాకు వచ్చే వేతనం మొత్తాన్ని నియోజకవర్గ ప్రజల కోసమే ఉపయోగిస్తామన్నారు .



## బాల్కొండలో గంజాయిని రూపుమాపుతాం

- బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి గెలిచిన వెంటనే మొట్ట మొదట గంజాయిని రూపుమాపుతనని బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ హామీ ఇచ్చారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బాల్కొండ మండలం శ్రీరాంపూర్,కిసాన్ నగర్ గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల అవినీతి అక్రమాలు చాలా పెరిగి పోయాయన్నారు.ఆ అవినీతి అక్రమార్కులని గద్దె దించాలంటే బాల్కొండలో బిజెపి జెండా ఎగరాల్సిందే అన్నారు. గ్రామాల్లో ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం నిధులు పంపిస్తుందన్నారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి అతని సోదరుడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గంజాయిని పెంచి పోషించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మత్తుకు బానిసలుగా చేస్తున్నారని మండిపడ్డారు.70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశం చాలా వెనక్కి పోయిందన్నారు. అధికారంలో ఉండి ప్రజలకు సేవ చేయని ఈ అసమర్ధ ప్రభుత్వాలను ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో చూసిన డబల్ బెడ్ రూమ్ లు,దళిత బంధు,బీసీ బంధు ఎవ్వరికి ఇవ్వలేని అసమర్ధ మంత్రి ప్రశాంత్ రెడ్డి అని విమర్శించారు.మంత్రి పదవిలో ఉన్న ప్రశాంత్ రెడ్డి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేస్తున్నాడని విమర్శించారు.బాల్కొండలో బిజెపిని గెలిపిస్తే అర్హులైన ప్రతి వ్యక్తికి పెన్షన్లు, రేషన్ కార్డులు ,ఇండ్లు ఇప్పిస్తానని తెలిపారు.బాల్కొండలో బిజెపి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండని ఆమె ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, మండల అధ్యక్షుడు అంబటి నవీన్, చిన్నయ్య, లింగన్న,సాగర్,శేఖర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- **దిశనిర్దేశం చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**ఆర్మూర్,విశాలభారతి:**ఆర్మూర్ ఆలూరు బైపాస్ రోడ్ లో జరిగే సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతగా ప్రజా ఆశీర్వాద సభను ఈనెల 03న నిర్వహిస్తున్నారు. ఈ సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని బుధవారం అంకాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు, ఈ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు అనంతరం సీఎం పాల్గొన్న బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధి తో కలిసి పరిశీలించారు



## కేంద్ర ఐటిబీపీ బలగాలతో కవాతు

**మునగాల విశాల భారతి:**మండల పరిధిలోని నారాయణ గూడెం, కలకోవా, నర్సింహుల గూడెం గ్రామాలలో కేంద్ర ఐటిబీపీ బలగాలతో కవాతు నిర్వహించారు. కోదాడ డిఎస్పి ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మునగాల సిఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్, 32 ఐటీబీపీ సిబ్బంది, మునగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వీరేశం సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

**రామన్నపేట విశాల భారతి:** రామన్న పేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి నకిరేకల్ మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జనంపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ దామోదర్ రెడ్డి , మాజీ సర్పంచ్ చలమల చెన్న కృష్ణారెడ్డి, కుకూడల సత్తిరెడ్డి ,కుకూడాలా శేఖర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చల్లమల్ల లింగారెడ్డి,ఉపాధ్యక్షులు పబ్బు వెంకటేశం, ఆగు సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి రేఖ సైదులు, ఉపసర్పంచ్ నడిగోటి అనిత సైదులు, సీనియర్ నాయకులు పల్లపు రాములు, అక్కెనపల్లి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి:** మండలంలోని మన్ పహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కడియం అంజయ్య , శోభ దంపతుల కుమార్తె రేవతి, తిరుమలేష్ ల వివాహం వారి స్వగృహంలో నిర్వహించగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్రె మధు, ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు వీరస్వామి, మాజీ సర్పంచ్ దావుల వెంకన్న, కడియం బక్కయ్య, కడియం నరేష్ తదితరులు. పాల్గోన్నారు,



## డాక్టరేట్ అందుకున్న రేపాల వాసికి

**మునగాల విశాల భారతి:** రేపాల గ్రామానికి చెందిన కత్తి సరస్వతికి రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ పట్టాను ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాత్మకత్సవంలో పిహెచ్డి పట్టాను అందుకోన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రవీందర్, అడోబ్ కంపెనీ సీఈవో శ్రీ శాంతన్ నారాయణ్ చేతుల మీదుగా రాజనీతి శాస్త్ర విభాగంలో పీహెచ్డీ పట్టాను అందుకున్నారు. కత్తి సరస్వతి ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని స్వయం సహాయక బృందాల వల్ల మహిళా సాధికారత ఎంతవరకు సాధించారు అనే అంశంపై పరిశోధనా శోధన గ్రంథమును ఉస్మానియా యూనివర్సిటీలో సమర్పించినందుకుగాను డాక్టర్ పట్టా అందుకున్నారు. పట్టా పొందిన సందర్భంగా ఎంవిఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, కత్తి లింగయ్య, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

- **కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష**
- **బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం**
- **అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ గూటికి**



సూర్యాపేట విశాలభారతి: సూర్యాపేట నియోజకవర్గంలో పార్టీలకతీతంగా సబ్బండ వర్గాలు భీఆర్ఎస్ కు జై కొడుతున్నారు. 2018లో గులాబీ జెండా ను ఎగరేసిన మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట ప్రగతిని మలుపు తిప్పారు. నలుమూలల అభివృద్ధిని పరుగులు పెట్టించడంతోపాటు, సాగునీటిని పుష్కలం చేసి సూర్యాపేటను అన్నపూర్ణగా మార్చారు. పదేళ్లలో మంత్రి చేసిన అభివృద్ధికి నియోజకవర్గ ప్రజల్లో పార్టీలకతీతంగా ఆదరణ పెరుగుతుండటమే దీనికి కారణం. టిఆర్ఎస్ లోకి వెలువలా కొనసాగుతున్న చేరికలే దీనికి నిదర్శనం. మంత్రి అభివృద్ధి మంత్రానికి సూర్యాపేటలో కాంగ్రెస్ ఖతం అవుతుండగా, బిజెపి ఇప్పటికే మాయమైపోయింది. తాజాగా సూర్యాపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో వందమంది బిజెపి నేతలు, కార్యకర్తలు మంత్రి జగదీశ్ రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే ప్రజాసంక్షేమం సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని పదేండ్లలో సూర్యాపేట నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులందరూ బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తుండటం అభినందనీయం అని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పరిపాలన అందిస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం 60ఏండ్ల అభి వృద్ధిని కేవలం పదేండ్ల లో చేసి చూపెట్టడమేనన్నారు. తెలంగాణలో మూడో సారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటవుతుందని దీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. అంతకుముందు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం తుమ్మల పెన్పహాడ్ కు చెందిన 105 మంది బిజెపి నేతలు కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. చేరిన వారిలో ఎరగని ఉపేందర్ గౌడ్, లింగయ్య గౌడ్, ఎల్లయ్య, లెనిన్, సందీప్ , వరికుప్పల వెంకటేష్,శ్రీకాంత్, వేణు లింగరాజు ,తిరుపయ్యలతో పాటు 105 మంది బిజెపి కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్ధం పుచ్చుకున్నారు.

## బహిరంగంగా మద్యం తాగడం నేరం

- **సామాజిక బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే పట్టణ న్యూసెన్స్ యాక్ట్ కేసులు తప్పవు**
- **శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై నిఘా**
- **అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి**



**సూర్యాపేటవిశాలభారతి:** బహిరంగా ప్రదేశాల్లో మధ్యం తాగడం నేరం, సమాజంలో సామాజిక బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే పట్టణ న్యూసెన్స్ కేసులు తప్పవు అని, ఇలాంటి వారిపై గత మూడు నెలలుగా 1350 కేసులు నమోదు చేయడం జరిగినది అని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం ప్రకటనలో తెలిపినారు. పట్టణ, మండల శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై నిఘా కట్టుదిట్టం చేశామని అన్నారు. పాఠశాలల్లో మధ్యం సేవించడం అత్యంత నేరమని ,మధ్యం త్రాగడం, పార్టీలు నిర్వహించడం, జూదం లాంటి వాటిని కట్టడి చేస్తున్నామని, ఎవరైనా సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారి సమాచారం ఇవ్వాలి అని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా జిల్లా కేంద్రం శివారు లు, హైవే రహదారులు, గ్రామీణ రోడ్లు, దాబాలు, కల్వర్ట్స్, పాడుపడ్డ బంగ్లాలు, పాత బస్ షెల్టర్స్, పాఠశాల ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలలో కొంత మంది మందుబాబులు మధ్యం తాగుతున్న వారిని పట్టుకొని వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మధ్యం తాగి ప్రజలకు ఇబ్బందులు కలిగించ వద్దు. గత నెల రోజులుగా జిల్లాలో 350 కి పైగా కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి ఫైన్ వేయడం జరిగిందన్నారు. ఇలా భహిరంగా ప్రదేశాలలో మధ్యం తాగటం, సమయ పాలన లేకుండా దుకాణాలు తెరవడం, ఎక్కడ పడితే అక్కడదూమపానం, నిభందనలు ఉల్లంఘించడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రాంతాల్లో నిఘా పెంచడమే కాకుండా, ప్రత్యేక రూట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఇబ్బందులు కలిగించినా, మహిళల పట్ల అసబ్యంగా ప్రవర్తించినా వెంటనే స్థానిక పోలీసు వారికి, 100 నెంబర్ కు, సమాచారం ఇవ్వాలని కోరారు.



## డివైఎఫ్ఐ ది అలుపెరగని పోరాటం

- **ఘనంగా డివైయఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**నడిగూడెం విశాలభారతి:** దేశంలో నలభై మూడేళ్ల యువజనోద్యమంలో డివైఎఫ్ఐ ది అలుపెరగని పోరాటం చేసిందని,నిరుద్యోగుల,యువత సమస్యలపై అమరవీరుల పోరాట స్పూర్తితో పోరాడుతాం అని డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డి.వై.యఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కేశ గాని భద్రయ్య అధ్యక్షతన డి.వై. యఫ్. ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య డి.వై. యఫ్. ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డివైఎఫ్ఐ ది జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ డి.వై.యఫ్.ఐ 1980, నవంబర్ 1,2,3 తేదీలలో లుదియలో ఏర్పడిందని,యువజనోధ్యలో అనేక మంది అమరవీరుల త్యాగం చేసిన వాళ్ళ ప్రాణాలను అర్పించారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక సమరశీల పోరాటాలు చేసి దేశంలోనే అతిపెద్ద యువజన సంఘంగా నిలిచిందని అన్నారు.భవిష్యత్ లో కుడా అమరవీరుల స్పూర్తితో నేడు నిరుద్యోగులు ,యువతి,యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నొసిన అంజి మండల నాయకులు కాసాని రాంబాబు ఇందు, జమ్మి వేణు దినేష్ మనోహర్ వేణు తదితరులు పాల్గొన్నారు.



## మునిపంపుల వాసికి డాక్టరేట్

**రామన్నపట విశాల భారతి:** మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనురు రవికుమార్ రాములమ్మ కుమారుడు భరత్ ముగ్గురు సంతానంలో మొదటివాడు భరత్. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ విభాగం లో హెచ్ ఓ డి ప్రొఫెసర్ రామకృష్ణ నేతృత్వం లో గత కొన్ని సంవ్సరాలుగా "డిజైన్ మరియు ఆప్టిమైజేన్ ఆఫ్ కాంపాక్ట్ హై పెర్ఫార్మెన్స్ అంటినాస్ ఫర్ మిల్లిమీటర్ వేవ్ అప్లికేషన్" అనే అంశంపై పరిశోధనలు చేశారు. వీటితో పాటు జాతీయ అంతర్జాతీయ సెమినార్ లు హాజరు అవడం , పలు జర్నల్స్ మరియు కాన్ఫరెన్స్ లో 25 కు పైగా పరిశోధనలు ప్రచురితం అయ్యాయి. అలాగే ఐ ట్రిపుల్ ఈ రిప్లైకండక్ట్ చేసిన ఆల్ ఇండియా సైపోజియం ఆఫ్ రీసెర్చ్ స్కాలర్స్ అనే కాంపిటీషన్ లో మొదటి బహుమతి గెలుచుకున్నాడు.దీంతో పరిశోధనలకు గాను ఉస్మానియా యూనిర్సిటీలో జరుగుతున్న 83వ స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం శాంతనరయన్ సీఈఓ (అడోబ్ యూ స్ ఏ),వీ సీ రవీందర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు.

## ఓటర్లను ప్రలోబాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.



**నూతనకల్ విశాలభారతి:**నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తుంగతుర్తి సీఐ బ్రహ్మం మురారి ,స్థానిక ఎస్సై సిహెచ్ నరేష్ కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం సిఐ బ్రహ్మ మురారి ,ఎస్సై సిహెచ్ నరేష్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పట్ల, ఎన్నికల్లో ప్రజల పాత్ర పట్ల ప్రజలకు, పౌరులకు అవగాహన కల్పించడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసు ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు) ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, బాధ్యతగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి అన్నారు. ఓటర్లను ప్రలోభ పెడితే ఏలాంటి వారిపైనేన స్చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కిడ్నాప్ చేసి ఓట్లు వేయించుకుంటున్న మంత్రి జగదీష్ రెడ్డి

- **బీఎస్ పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్**

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట డివిజన్ పరిదిలోని ఆత్మకూరు ఎస్ మండలం పాతర్లపాడు గ్రామ సర్పంచ్ మల్లయ్య ను మంత్రి జగదీశ్ రెడ్డి అనుచరులు బుధవారం కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీఎస్పీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని మంత్రి వర్గీయులను అక్కడి నుంచి పంపించారు.అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని బీ ఎస్పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ మంత్రి జగదీశ్ రెడ్డి పాలన నచ్చక బిఎస్పీ పార్టీలో చేరిన సర్పంచ్ ను కిడ్నాప్ చేయడం ఎంత దురదృష్టకరమో సూర్యాపేట నియోజకవర్గం ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. అభివృద్ధి చూపించి ఓట్లు అడగాలి తప్ప ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓట్ల అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.బహుజన వాదం బలపడుతుండడంతో మంత్రి జగదీశ్ రెడ్డికి పిచ్చి పట్టి ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.గతంలో నామీద, నా కుటుంబ సభ్యుల మీద కేసు నమోదు చేసింది గాక ప్రస్తుత కార్యకర్తల మీద కూడా పోలీసుల ద్వారా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి ఆగడాలను అరికట్టడానికి బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట పాతర్లపాడు సర్పంచ్ కేశబోయిన మల్లయ్య యాదవ్,ఇస్తాలపురం ఎంపీటీసీ చెరుకు ఇందిర, నాయకులు గాదగాని బిక్షపతి , కట్ట అజయ్, పబ్బతి కృష్ణ, కుంచెం కృష్ణ,పాండవుల సురేష్, ఆరింపుల వంశీరాజు, బొలక మధు, పబ్బతి సైదులు, గాదగాని గణేష్,జటంగి మహేష్, వెంకటేష్, లింగయ్య తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- **కొత్తగూడెం గ్రామానికి చెందిన 25 కుటుంబాల నుండి చేరికలు**
- **పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వేముల వీరేశం**

**రామన్నపేట విశాల భారతి:**.రామన్నపేట మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన 25 కుటుంబాలకి చెందిన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో పార్టీలో చేరారు. ఈ చేరికలు సర్పంచ్ చిల్లర కైలాసం, నాయకులు శంబాల వేంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రెడ్డి సంఘం మండల అధ్యక్షులు దేవిరెడ్డి సత్తిరెడ్డి అధ్వర్యంలో మహిళా సంఘం అధ్యక్షురాలు అంజమ్మ, కోఆప్షన్ సభ్యులు ఏనుగు కృష్ణారెడ్డి, నాయకులు నీల మహేష్, గుడిపల్లి నర్సిరెడ్డి, ఏనుగు సంజీవ రెడ్డి, ఏనుగు జోగి రెడ్డి, శంభాల కిష్టయ్య, చిల్లర మహేష్, శంభాల ఆంజనేయులు, బత్తుల శంకరయ్య, శంబాల రాజు, ఎటెల్లి బిక్షపతి, బత్తుల గోపాల్, బత్తుల వెంకటేశం, బద్దం శ్రీరాములు, బత్తుల వెంకటేశం, పిట్టల మహేష్, జవ్వాజి సురేష్, అంబటి పవన్, అంబటి నవీన్, నల్లబాల శరత్, నీల కిరణ్, బత్తుల శివ లకు కాంగ్రెస్ కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- మీ ఆశీర్వాదమే మాకు అండ
- కేసీఆర్‌తోనే బంగారు భవిష్యత్
- గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి ప్రచారం

**సూర్యాపేట విశాలభారతి:** అభివృద్ధిని చూసి ఆశీ ర్వదిచండి,మీఆశీర్వాదమే మాకు కొండంత అండ అని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి జగదీష్ రెడ్డి గారికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ,బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునిత జగదీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట పట్టణంలోని 14 వ వార్డు వినాయక నగర్, కృష్ణ కాలనీ లలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సర్కారు చే పట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , సూర్యాపేట లో జరిగిన అభివృద్ధి ను వి వరించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అమలవు తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే సూర్యాపేట ను మెట్రో నగరానికి దీటుగా మంత్రి జగదీష్ రెడ్డి గారు అభివృద్ధి చెయడం ఖాయం అన్నారు. సూర్యాపేట లో ఉన్న ప్రశాంత వాతావరణానికి తోడు పరుగులు పెడుతున్న అభివృద్ధి చూసే కార్పొరేట్ వ్యాపార సంస్థలు క్యూ కడుతున్నాయని అన్నారు. కాలి నడకన ఇంటికి ఇంటికి తిరిగిన సునిత జగదీష్ రెడ్డి బొట్టు పెడుతూ , మేనిఫెస్టో ను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.



# తడి పొడి విధానంతో కాలుష్యాన్ని నివారించవచ్చు

- కో కార్బన్ ఎక్స్ సొసైటీ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్ రావు

**తొర్రూరువిశాల భారతి:** తడి పొడి విధానంతో కాలు ష్యాన్ని నివారించవచ్చని ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైస్ చైర్మన్ కార్తిక్ రావు అన్నారు. తొర్రూరు మండలంలో ని హరిపిరాల గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కార్బన్ ఎక్స్ సొసైటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఎండి రమేష్ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ కార్బన్ ఎక్స్ సొసైటీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్ రావు మాట్లాడు తూ ప్రపంచ దేశాలలో రోజు రోజుకు పర్యావరణం పెరుగుతున్న దిశలో వాతావరణ కాలుష్యం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే రైతాంగం పండించే పంటలలో భాగంగాలో భాగంగా వరి క్షేత్రస్థాయిలో దేశంలో ఎక్కువ రైతులు పనిచేస్తున్నారని, అందులో భాగంగా వరి నాటు వేసిన క్రమంలో 15 రోజులు తర్వాత నీటిని ఆదుతూ పాల్తూ పాల్తూ తడి పొడి విధానంలో చేయాలని సూచించారు. దీనివల్ల మిథైన్ వాయువులు తగ్గించడంతో వై పిలుకముక్కకు గట్టిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో కుమార్, హరిపిరాల, చీకటయపాలెం సర్పంచ్లు రావుల మమత జగదీశ్వర్ రెడ్డి, బూర్గుల సరోజన _వెంకన్న, ఎంపిటిసి వల్లపు గోపమ్మ మల్ల య్య, చేయూత సంస్థ ప్రతినిధులు శ్రీదేవి, భాస్కర్ చారి, మహేష్ ,నాగరాజు, మురళి, కార్తీక్,రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మహేందర్ కు ఓయూ డాక్టరేట్

- ఓయూలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో పిహెచ్.డి పట్టా

**పాలకుర్తి విశాల భారతి:** మండలంలోని విస్నూర్ గ్రామానికి చెందిన ఆరూరి మహేందర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివ ర్శిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో ఓయు వైస్ ఛాన్సలర ్ప్రొఫెసర్ రవీందర్, శాంతను నారాయణ్, చైర్ ఆఫ్ అడోబ్ చేతుల మీదుగా పీహెచ్.డి పట్టా పొందారు. డాక్టర్ మహేందర్ అరూరి సౌర వాతావరణం నుండి రేడియో ఉద్గా రాల అధ్యయనం అనే అంశంపై రాసిన పరిశోధన గ్రంథానికి ఈ పట్టా వచ్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ కూడా ఉన్నారు. ఈ పట్టా పొందడం పట్ల మహేందర్ గ్రా మస్తులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆదర్శంగా నిలిచిన నర్మద

- ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



చిట్యాల విశాలభారతి: పట్టణానికి చెందిన వలకీర్తి రమేశ్ కూతురు నర్మద ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా పార్మసీ విభాగంలో డాక్టరేట్ పట్టాను యూని వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళపై, వీసీ ప్రొ ఫెసర్ రవీంధర్, పద్మశ్రీ శంతన్ నారాయణ చేతుల మీదుగా పొంది మహిళలకే ఆదర్శంగా నిలిచింది. ఆమె ఉస్మానియా యూనివర్సిటిలో ప్రొఫెసర్ రవీం ద్రనాధ్ పర్యవేక్షణలో డాక్టర్ మురళీధర్ రేడ్డి సహకా రంతో 'మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ రిసీ డీయ్యూల్ సాల్వెంట్స్ ఇన్ వేరియస్ డ్రగ్స్ యూసింగ్ హెచ్ఎస్ఓసీ టెక్' అనే అంశంపై చేసిన పరిశోధన పత్రాలను యూనివర్సిటికి సమర్పించి నందుకుగాను ఆమె డాక్టరేట్ను పొందింది. ఈ పరిశోధన ద్వారా డ్రగ్స్ మార్కెట్లో వినియోగంలోకి వచ్చే ముందు దానిలోని హనీకరమైన అంశంను తెలుసుకునేందుకుగా ఉప యోగపడుతుంది. ఆమె ఒకవైపు యూనివర్సిటీలో ఇన్ ఫార్మసీ విభాగంలో లెక్చరర్ గా పనిచేస్తూనే ఈ పట్టాను సాధించింది. ఆమెకు ఇంటర్మీడియట్ చదివిన అనంతరం వివాహమైనప్పటికీ గృహిణిగా ఉంటూనే బీఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసింది. అనంతరం ఆమె ఓవైపు లెక్చరర్ గా పని చేస్తూ పి హెచ్డిని చేసి పలువురు మహిళలకు ఆదర్శంగా ఆమె నిలిచింది. డాక్టరేట్ పొందిన నర్మదను కుటుంబ సభ్యులతో పాటు పలువురు మిత్రులు ఆమెను అభి నందించారు.

# ఓటు వేయకపోవడం సామాజిక నేరం

**మహబూబాబాద్ విశాల భారతి:** ఓటు హక్కు పొందడమే కాకుండా ఓటు హక్కు వినియోగించుకో కపోవడం అత్యంత బాధాకరమని సామాజిక నేరంగా పరిగణించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అన్నారు. ఐడిఓసిలోని గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన యంగ్ ఓటర్స్ అవేర్నెస్ క్యాంప్ సమావేశంలో డోర్నకల్ నుండి 20 మంది అంబాసిడర్స్ మహబూబాబాద్ నుండి 26 మంది అంబాసిడర్స్ పాల్గొనగా కలెక్టర్ ఓటర్ చైత న్యంపై (ఎస్.టి ) కోయ భాషలో రూపొందించిన సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ యువత ఓటు హక్కు పొందడంలో చూపిస్తున్న చొరవను అభినందిస్తూ సమాజంలో వేగవంతంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్న సమాచారాన్ని తీసుకెళ్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.




ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు భారతదేశంలో 141 కోట్ల జనాభా లో 70 శాతం మాత్రమే ఓటర్లు ఉన్నారన్నారు ప్రతి వంద మందికి 18 సంవత్సరములు దాటిన వాళ్ళు 70 శాతం ఓటు హక్కు పొందడం జరిగిందన్నారు ఓటు హక్కు నమోదు శాతం 95 శాతం మేర పెరిగిందని అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ దేశ భవిత యువత చేతిలోనే ఉందనేది మర్చిపోరాదని 100% ఓటింగ్ జరిగే విధంగా కృషిచేసి ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాలన్నారు ప్రతి నియోజకవర్గంలో 2.50 లక్షల మంది ఓటర్లు ఉన్నారని యువతకు తెలియజేశారు గతంలో 21 సంవత్సరంలో ఉన్నవా రికి ఓటు హక్కు కల్పించడం జరిగిందని దానిని 18 సంవత్సరములకు తగ్గించడం రాజ్యాంగం తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. అనంతరం యువతకు బ్యాడ్జీలను మెమెంటోలను అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవిడ్ డిఆర్డిఓ సన్యాసయ్య జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మదా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఓటు హక్కు పొందిన యువత తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో వీడియో ఫోటోగ్రాఫర్స్‌ను వినియోగించుకోవాలి

- డియో ఫోటోగ్రాఫర్ పల్లె దయాకర్ గౌడ్



**తొర్రూరు విశాల భారతి:** రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎలక్షన్ డ్యూటీలో ఫోటోగ్రాఫర్స్ మిత్రులు వీడియో గ్రాఫర్స్ గా విధులు నిర్వహిస్తున్నారు కానీ ఈ ఎన్నికల్లో మా సేవలు వినియోగించుకోకుండా సిబ్బందిచే ఫోటో వీడియో తీపించడం సబబు కాదని ఫోటో ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కమిటీ మెంబర్ పల్లె దయాకర్ గౌడ్ అన్నారు..ఆయన మాట్లాడుతూ,మహబూబాబాద్ జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ వీఎంసి చెక్ పోస్టుల దగ్గర గవర్నమెంట్ అధి కారులతో వీడియో గ్రాఫి ఎలక్షన్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఖర్చు చేసే వ్యాయాన్ని లెక్కగట్టలోనూ ఎవరైనా మద్యం పంపుతున్నారా ఎలక్షన్ కోడ్ను ఉల్లంఘి స్తున్నారా అనేదాన్ని వీడియో గ్రాఫర్ చేస్తూ పై అధి కారులకు వీడియోగ్రాఫీని చేసి కొన్ని సంవత్సరాల నుండి ఇస్తున్నాము. కానీ ఇప్పుడు వీడియో గ్రాఫిక్ గురించి తెలియని జూనియర్ అసిస్టెంట్ మరియు ప్రభుత్వ సిబ్బందికి కెమెరా గురించి అవగాహన లేని వారికి కెమెరాలు ఇచ్చి వీడియో గ్రాఫి చేయిస్తున్నా రు ఇలా చేయించడం తో మేము వృత్తిని నమ్ముకుని బతుకుతున్న మాకు నష్టం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాల్లో ఎలక్షన్ డ్యూటీ లో ఫోటోగ్రఫీ వృత్తిలో ఆరితేరిన వీడియో గ్రాఫర్లే వీడియో తీస్తున్నారు కానీ మహబూబాబాద్ జిల్లాలో 15 నుండి 20 రోజులుగా జిల్లా అధికారులు వీడియో గ్రాఫర్లతో వీడియో తీయించి ఇప్పుడు వీడియోగ్రాఫర్లు తమకు రోజుకు ఎంత డబ్బులు కట్టిస్తారని అడగడంతో ఈ వీడియో గ్రాఫర్లను తీసేసి వీడియో గ్రాఫి పై అవగాహన లేని తమ సిబ్బందికి కెమెరాలు ఇచ్చి వీడియో తీపిస్తూ అసలైన వీడియో గ్రాఫర్ల పొట్ట కొడుతున్నారు. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు దీన్ని పున పరిశీలన చేసి నిజమైన వీడియో గ్రాఫర్లచే వీడియోగ్రాఫీ చేయించి నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

- జగన్ సర్కార్ కు చెంపపెట్టు
- టిడిపి పార్టీ వరంగల్ పార్లమెంటు అధ్యక్షులు

**పాలకుర్తి విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ సీఎం సైకో జగన్ పెట్టిన అక్రమ కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ లభించడం సైకో జగన్ కు చెంప పెట్టని టిడిపి పార్టీ వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో చంద్రబాబు నాయుడుకు బెయిల్ లభించినందుకు టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో గతంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా పనిచేసిన చం ద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి 52 రోజులుగా జైల్లో పెట్టించారని ఆగ్రహం చేశారు. ఇప్ప టివరకు ఏపీ ప్రభుత్వం బాబుపై ఎలాంటి రుజువులు చూపెట్టలేకపోయిందని చెప్పారు. ఇప్పటికైనా జగన్ ఆత్మ విమర్శ చేసుకొని కేసులు వెనక్కి తీసుకోవాలని హితవుపలికారు. ఎప్పుడైనా న్యాయమే గెలుస్తుం దని చంద్రబాబు నాయుడుకి బియిల్ రావడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పాలకుర్తి, పెద్ద వంగర మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న , బయన బిక్షపతి, జనగామ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గణపురం ఎల్లయ్య, టిడిపి మండల నాయకులు గుగులోతు రమేష్, పసులాది ఉపేందర్ పాశం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ ని ఓడించండి

- డోర్నకల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేసిన ఎమ్మెల్యే
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

మహబూబాబాద్ కురవి విశాల భారతి: రాష్ట్రంలో ఉన్న విద్యార్థి,యువతను ,నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని కురవి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు హాజరై బిఆ ర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు అందరూ కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 4500 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ లు ఉన్న ప్రభుత్వం విడుదల చేయకుండా అశ్రద్ధ చేసింది అన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లో 4 మండలాలలో జూనియర్ కాలేజి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన రెడ్యా నాయక్, దానిని మరిచరన్నారు. నియోజకవర్గం లో చాలా పాఠశాలలు శిధిలావస్థలో ఉన్న వాటి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. డోర్నకల్ కేంద్రమైన డోర్నకల్ ని అలసత్వం వహించి, వెనుకబడడానికి కారణం అయ్యారు. దాదాపు డోర్న కల్ నియోజకవర్గంలో 40 మంది యువత ఓట్లు పొందెందుకు మాయ మాటలతో రెడ్యానాయక్ వస్తు న్నారు. కాబట్టి గ్రామాలలోని విద్యార్థులు, యువత మోసపోవద్దు అన్నారు. ఏది ఏమైన నియోజకవర్గం విద్యా పరంగా వెనుకబడి పోవడానికి కారణమైన స్థానిక ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ని ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డోర్నకల్ ని యోజకవర్గ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరెందర్, నాయకులు ప్రవీణ్, గణేష్, మానస, వాసు, గౌతమ్, వినయ్ తది తరులు పాల్గొన్నారు.



# మహాజన సింహగర్జన సభను విజయవంతం చేయండి

- దేవరకొండ నర్సింహ చారి

**భువనగిరి టౌన్ విశాల భారతి:** ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ఏర్పడి రాష్ట్రం లో ఉన్న విశ్వకర్మల కు ఎటువంటి సహాయం పథకాలు అందించలేదని ఈ ఆపద్ధర్మ ప్రభుత్వం మరియు రాబోయే ప్రభుత్వం గుర్తించటానికి ఈ నెల 2వ తేదీన జరుగుచున్న వి శ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సింహగర్జన. శుభం గార్డెన్స్ నాగోల్ లో జరిగే సభలో యాదాద్రి భువన గిరి జిల్లా నుండి విశ్వకర్మలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రో జయశంక ర్ సార్ అమరుడు శ్రీకాంత చారి ప్రాణాలు అర్పించిన సందర్భం మరిచి పోయిన ప్రభుత్వం కనీసం వారు పుట్టిన జాతి కోసం ఏమి చేయక పొగ కనీసం వారి కుటుంబాలను కూడా నిర్లక్షం చేసి శంకరమ్మకు ఇస్తా అన్న ఎం.ఎల్.సి కూడా ఇవ్వలేదని విశ్వకర్మలు గుర్తు చేశారు .ఇట్టి సభలో పాల్గొని మన ఐక్యతను చాటాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మండల పట్టణ కమిటీలతో పాటు విశ్వకర్మలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి సధాకర్



**విశాల భారతి తొర్రూరు:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూటకపు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి సధాకర్ అన్నారు. తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణలో మొదటిసారి జరిగిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రెండవసారి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ అమలు అమలు చేయకుండా మళ్లీ మూడోసారి అధికారంలోకి రావడానికి బూటకపు హామీలు చేస్తూ ప్రజలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ ఏరియా లో తెలంగాణ ప్రభుత్వం సక్రమంగా మూడు గంటల కరెంటు అందించడం లేదని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే దానికి బిఆర్ఎస్ నాయకులు మూడు గంటల కరెంట్ సరిపోతుందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని వక్రీకరించి మాట్లా డుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి రైతు బంధు రైతులకు ఉపయోగం లేని సమయంలో ఇస్తున్నా రని మాట్లాడితే దానిని వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ రైతుబంధు వద్దని మాట్లాడుతున్నారని ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాట తప్పదని రాబోయే కాలంలో అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్నారు రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు 15వేలు, కౌలు రైతులకు 12 వేలు, రైతులకు సబ్సిడీ ఇస్తుంద న్నారు. రాహుల్ గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ డి క్లరేషన్ అమలు చేస్తుందన్నారు. పాలకుర్తిలో మార్పు రావడం కోసం ప్రజలు యువ నాయకత్వాన్ని కోరు కుంటున్నారని, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి బలపర్చిన ఆమె కోడలు స్థానికురాలు బీటెక్ చదువుకున్న యువ నా యకురాలు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన యశస్విని రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.



# బయో మెడికల్ వేస్టేజ్ ని సిస్టమాటిక్ పద్ధతిలో డిస్పోస్ చెయ్యాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. అంబరీష్

**మహబూబాబాద్ విశాలభారతి:** నేషనల్ క్వాలిటీ అస్సుస్మెంట్ తనిఖీ బృందం రెండవ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. అంబరీష్ ఆధ్వ ర్యంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ జిల్లాలోని బయ్యారం పిహెచ్ఎస్సి పరిధిలోని బాలాజీ పేట జగ్గు తండా, కంబాల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రెడ్యాల, వేమునూరు మల్యాల పీ ఎస్ సి పరిధిలోని ఆమన్ గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నెల్లికుదు రు పరిధిలోని నరసింహుల గూడెం, హెల్త్ వెల్నెస్ కేంద్రాలను రాష్ట్ర నోడల్ పర్సన్ జే.వి శ్రీనివాస్ రావు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో ముఖ్యంగా మెటర్నల్ చైల్డ్ హెల్త్, యు విన్ యాప్, ఐ హెచ్ ఐపి, ఈ సంజీవని,అసంక్రమిత వ్యాధులు, నేషనల్ ఇరాడికేషన్ ప్రోగ్రాం లెప్రసీ, నేషనల్ వెక్టార్ బాన్ కంట్రోల్ ప్రోగ్రాం, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాలు, టీబీ ప్రోగ్రాం, ఆల్ నేషనల్ హెల్త్ ప్రోగ్రాం పర్యవేక్షించారు. క్వాలిటీ అసెస్మెంట్ ఇంప్రూవ్ తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉం చుకోవాలని, బయో మెడికల్ వేస్టేజ్ ని సిస్టమాటిక్ పద్ధతిలో డిస్పోస్ చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ లకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్, డాక్టర్ వంశీకృష్ణ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, కె.వి.రాజు హెచ్ఈ డిపిఎం రుక్ముదిన్ వైద్యాధికారులు, హెచ్ఈఓ వెంకటేశ్వ ర్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతమ్మ, సూప ర్వైజర్ మంగమ్మ, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచార హోరు

- కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి
- బిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలి
- చిట్యాల మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చిట్యాల,విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ప్రచార హోరు జోరందుకుంది. చిట్యాల మండలం ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నకిరేకల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల లోని పలు కాలనీలలో ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రతులను అందజేసి బిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెందిందని అన్నారు. అన్ని వర్గాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ముందంజలో ఉంచారని అన్నారు. రైతు బీమా, రైతు బంధు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. గుండ్రంపల్లి గ్రామంలో 860 మందికి రైతు బందు, 524 మందికి పెన్షన్లు అందిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అందుకొని గడప నియోజకవర్గంలో ఎక్కడ లేదని అన్నారు.బీసీల సంక్షేమానికి బీఆర్ఎస్ సర్కారు కట్టుబడి ఉందని తెలంగాణ ప్రగతి కొన సాగాలంటే బీఆర్ఎస్కు మరోసారి పట్టం కట్టాలని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దోచుకోవడమే తప్ప మరేమీ ఉండదని, సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు తెర తీసిందని అన్నారు. ఎంపీటీసీ నుండి మొదలైన నా రాజకీయ జీవితంలో మచ్చ లేకుండా ఉన్నానని కానీ మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు బిఆర్ పార్టీ లో ఉండి ఉన్నత పదవులు అనుభవించి ఈరోజు స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరి నన్ను దళిత ఎమ్మెల్యే అని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో దూషించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని ఇలాంటి నీతి మాలిన రాజకీయాలు మానుకోవాలని అన్నారు.నేతి విద్యాసాగర్ పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.ఎవరెన్ని కుట్రలు బెదిరింపులు చేసిన భయపడేది లేదన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పిన ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, జడ్పిటిసి సుంకరి దనమ్మ యాదగిరి, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య,గుండ్రాంపల్లి సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, కో ఆప్షన్ సభ్యులు మోసిన్, సుంకేనపల్లి సర్పంచ్ కక్కిరేని బొందయ్య, పాలెం మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు చెరకుపల్లి శశిరేఖా మహేష్, రాచకొండ కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మారగొని శివశంకర్ గౌడ్, ఉప్పుల సైదులు,నాయకులు యకారి నరేందర్, తుమ్మల నాగరాజు రెడ్డి,మదనాచారి, వలిగొండ నరేష్, నమ్ముల అనీల్,తాటి బాలకృష్ణ, కందాటి రమేష్ రెడ్డి,బుస్సు వరప్రసాద్, కోయాగురి నర్సింహా, మెండే శంకర్, బండ సురేష్, పాలెం మహేష్ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్ విశాలభారతి:** ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం ఈదుల పూస పల్లి రహదారిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమును జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి పరిశీలించిన అనంతరం ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లను రిసెప్షన్ కేంద్రాలలో కౌంటర్ల ఏర్పాట్ల ను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. జిల్లాలోని డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గాల సంబంధించి పోలింగ్ సామాగ్రి నీ పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ తాగునీరు ఏర్పాట్లు మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆటంకం కలగకుండా బార్కేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు.ఆవరణలో విధులు నిర్వహించే సిబ్బందికి ఐడి కార్డులు జారీ చేయాలని ఇతరులకు ప్రవేశం లేదన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి స్వీకరణ లో పాల్గొనే 2వేల అధికారులు, సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని ప్రణాళిక బద్ధంగా చేపట్టే ఈ కార్యక్రమాలను మ్యాపు ద్వారా రూపొందించి మార్కింగ్ ఇవ్వాలని త్వరగా సౌకర్యాలను గుర్తించేందుకు ప్లకార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్ సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అలివేలు తాసిల్దార్ భగవాన్ రెడ్డి అరుణ్ కుమార్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ జయలక్ష్మి పోలీస్ అధికారులుతదితరులు ఉన్నారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం

- యూత్ మండల నాయకులు చెవ్వగొని మహేష్ గౌడ్*

**చౌటుప్పల్ విశాల భారతి:**రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన అన్నారు. గతంలో మధ్యంతర ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల పొత్తు సమయంలో 12000 మెజార్టీతో గెలుపొందారు. ఈ సారి ఏ పొత్తు లేకుండానే 30 వేల మెజార్టీ పైబడి వస్తుందని ఆయన ఆశా బావం వ్యక్తం చేశారు. ఒక సంవత్సర కాలంలోనే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకెళ్లిందని భవిష్యత్తులో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఒక కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోటి సాధ్యమవుతుందని తెలిపారు. మునుగోడు ప్రజలకు సీఎం కేసీఆర్ మీద నమ్మకం ఉందని,టిఆర్ఎస్



పార్టీ మేనిఫెస్టోని స్వాగతిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.



## కూనూరు భరత్ కి ఓయూ డాక్టరేట్

- ప్రదానం చేసిన శంతన్‌నారాయణ్

**రామన్నపేట, విశాల భారతి:** మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు భరత్‌కు రవి కుమార్ ఓయూ ఠాగూర్ఆడిటోరియంలో డాక్టరేట్ అందుకున్నారు. గ్రామానికి చెందిన కూనూరు రవి కుమార్, రాములమ్మ ముగ్గురు సంతానంలో భరత్ మొదటి వాడు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ రామ కృష్ణ నేతృత్వంలో గత కొన్నేండ్లుగా 'డిజైన్ ఆప్టిమైజేషన్ ఆఫ్ కాంపాక్ట్ హై పెర్ఫార్మెన్స్ ఆంటీనాస్ ఫర్ మిల్లీ మీటర్ వేవ్ అప్లికేషన్' అనే అంశంపై పరిశోధనలు చేశారు. వీటితో పాటు జాతీయ అంతర్జాతీయ సెమినార్లకు హాజరు కావడం, పలు జర్నల్స్, కాన్ఫరెన్స్ లో 25 కు పైగా ఆయన పరిశోధనలు ప్రచురితమయ్యాయి. అలాగే ఏఐ ఈఈఈ కండక్ట్ చేసిన 'ఆల్ ఇండియా సిపోయిజమ్ ఆఫ్‌రీసెర్చ్ స్కాలర్స్' అనే కాంపిటీషన్ లో ఫస్ట్‌ప్రైజ్‌గెలుచుకున్నారు. దీంతో పరిశోధనలకు గాను ఉస్మానియా యూనిర్సిటీలో జరుగుతున్న 83వ స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం శంతన్ నారాయణ్ (సీఈవో, అడోబ్ యూఎస్), ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ రవీందర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేశారు.



## ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో పాదయాత్ర

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ,మాజీ వేల్పూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూమరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గెలుపు కొరకు బాల్కొండ నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. సుమారు 21 కి.మీలు వేల్పూర్ మండలం కుకునూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి అక్కడ నుండి భీమ్‌గల్ శ్రీ లింబాద్రి నరసింహస్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేసి స్వామి వారిని దర్శించుకొని బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ కుమార్ గెలవాలని పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్షులు నర్సారెడ్డి, వేల్పూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భూమి రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అక్షయ్ అరుగుల,మోర్తాడ్ మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు నీరజ్, అఖిల్,మధు,సృజన,చరణ్,ఇర్ఫాన్,నరేష్,సురేష్,బొంబాయి రమేష్,రాము,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- ఎపిక్ కార్డుల పంపిణీ
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావ్

సూర్యాపేట విశాలభారతి: జిల్లాలో అర్హత ఉన్న ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఎపిక్ కార్డుల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుదమని అర్హత ఉన్న ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ రెండో వారంలో 48,544 కార్డులు అలాగే చివరి వారంలో 23,569 మొత్తం 72,113 ఎపిక్ కార్డులు అందించడం జరిగిందని అన్నారు. అదే విదంగా మరో 34,180 కార్డులు వచ్చే శనివారం లోపు త్వరలో పోస్టల్ శాఖ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. మొత్తం 1,06,293 మంది అర్హులు ఎపిక్ కార్డులు సద్వినియోగం చేసుకో నున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ యాదగిరి, సూపరింటెండెంట్ వి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ పోస్టు మాస్టర్ బి. వెంకన్న , ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీలో చేరికలు

**ఆర్మూర్, విశాలభారతి:**ఆర్మూర్ నియోజకవర్గంలోని పిప్రి గ్రామానికి చెందిన గంగపుత్ర ప్రతినిధులు మాజీ ఎంపీటీసీ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో బుధవారం నాడు ఆర్మూర్ నియోజకవర్గం బిజెపిఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు, ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ దొంగ పుత్రుడు ఇతర కులాలకు చెందిన వారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎటువంటి లబ్ది పొందలేదని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి పల్లె గంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ ,సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయం.

**విశాలభారతి,అమనగల్లు:**రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని మున్సిపల్ ఛైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య చెప్పారు. బుధవారం ఆమనగల్లులో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరంమాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబ పాలన,కాంగ్రెస్ పాలనతో విసిగి వేసారిన ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారన్నారు. కల్వకుర్తిలో ప్రజా సమస్యలపైనిరంతరం పోరాడే ఆచారిని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి గోరటి నర్సింహా,నాయకులు శ్రీశైలం, శ్రీకాంత్ సింగ్, ఆనంద్, వెంకటయ్య, గిరి, శ్రీను, పాషా, తదితరులు పాల్గొన్నారు.



## వేల కోట్లకు సామాన్య వ్యక్తికి జరుగుతున్న సమరం

- బూత్ కమిటీ మీటింగ్ లొ పాల్గొన్న చిన్నయ్య
- ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థి గానే భావించాలి

**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి పట్టణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య పట్టణం లోని పద్మశాలి భవన్ లో సుమారు 500 మంది ముఖ్య కార్యకర్తలో తో బూత్, పట్టణ కమిటీ సమావేశం నిర్వహించి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేసారు.అయన మాట్లాడుతూ వెల కోట్లు ఉన్న వ్యక్తికి ఒక సాధారణ వ్యక్తికి జరగబోయే సమరం రేపు రాబోయే ఎన్నికలు అని వాళ్ళ వైపు డబ్బు ఉంటే మా వైపు లక్షలమంది ప్రజలు వున్నారని మరి మీరు డబ్బుతో ప్రజల ఆదరణ ఆశీస్సులని కొనలేరని వారు అన్నారు. ఎన్ని అపవాదాలు వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ తనమీద నమ్మకం తో మళ్ళీ మూడవ సారి అవకాశం ఇచ్చాడని ప్రతి కార్యకర్త ఒక అభ్యర్థి గా పనిచేయాలని వారు అన్నారు. మరి ఇవాళ కొందరు బడా బాబులు కొందరు వ్యక్తులు డబ్బు, మద్యం పంచిపెట్టి డబ్బు మద్యం తో ని ప్రజలను చులకన చేస్తున్నారని అన్నారు అలాంటి వారిని నమ్మి మోసపోకుండా ఉండాలని అన్నారు.మరి రానున్న రోజులలో కేసీఆర్ మంచి మంచి కార్యక్రమాలు ముందుకు తీసుకు రావడం జరిగిందని దానిలో భాగంగా కుటుంబ పెద్ద చనిపోతే నేరుగా అదే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా కల్పించారిని, అలాగే ప్రతి ఇంటికి ఒక మహిళకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారని, పింఛన్ 2వేళ నుండి 5వేలకు పెంచారని ఈ ఎన్నికల హామీ ఇచ్చిండు కేసీఆర్ మాట ఇస్తే తప్పే మనిషి కాదని గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలని అందరు బీఆర్ఎస్ పార్టీ వైపే వున్నారని ఎమ్మెల్యే లు అందరు స్థానికంగా వుంటారు అని కానీ వినోద్ గెలిస్తే ఇక్కడ ఉండడని అది ఎంత ప్రమాద కరమో అని ప్రజలు అందరు ఆలోచించాలి అని మరి ప్రతి నియోజకవర్గాలలో క్యాంప్ ఆఫీస్ లు ఉన్నాయని 9 సంవత్సరాలనుండి కుటుంబంతో ఇక్కడే ఉంటున్న చుట్టూ 119 నియోజకవర్గలలో ఎ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఉండడని దుర్గం చిన్నయ్య మాత్రమే ఉంటాడని, అందరికి అందుబాటులో ఉంటాను అని తనతో అయినంత అభివృద్ధి చేస్తున్ననని తెలిపారు, కార్యకర్తలు అందరు ముందు ఉండి బీ.ఆర్. ఎస్ పార్టీని భారీ మెజారిటీ తో గెలిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ వార్డ్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు బొడ్డు నారాయణ,గెల్లి రాజలింగు, విద్యార్థి విభాగం నాయకుడు బడికల శ్రావణ్ నాయకులు,కాసార్ల యాదగిరి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## గులాబీ జెండా ఎగరడమే తమ ధ్యేయం సయ్యద్ ఖలీల్

**విశాలభారతి, అమనగల్లు:**అభివృద్ధి, సంక్షేమానికి బంగారు బాటలు వేసిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారని బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్ అన్నారు. బుధవారం అమనగల్లు మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కాబట్టే బీఆర్ఎస్ కు ఎదురులేదు..సీఎం కేసీఆర్, అభ్యర్థి జైపాల్ యాదవ్ కు తిరుగులేదన్నారు.కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకటి రోజులు తప్పవన్నారు.

నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడమే తమ ధ్యేయమన్నారు.జైపాల్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గులాబీ సైన్యంగా పనిచేయాలని,బిఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లకు వివరించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు జంతుక కిరణ్, ఎనుముల రమేష్,అనంతుల సైదులు, నాగిళ్ల జగన్, కొమ్ము వెంకటయ్య, ఒగ్గు మల్లేష్, పులికంటి మైసయ్య, గుజ్జరీ గోపి,వసుపుల రంజిత్,జంతుక శివ, మత్తయ్య, జంగయ్య,అమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఐక్యతతో రెడ్డి సంఘాన్ని ఆదర్శంగా నిలుపుదాం.

- రెడ్డి సంఘం ఆధ్వర్యంలో 20వేల ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత.

**చిగురుమామిడి, విశాలభారతి** :ఐకమత్యంతో ఉంటూ నవాబుపేట రెడ్డి సంఘాన్ని ఆదర్శంగా నిలుపుదామని ఆ సంఘం అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్సూరెన్స్ డబ్బులను రెడ్డి సంఘం కార్యాలయంలో బుధవారం రెడ్డి సంఘం అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు కలిసి బాధ్యత కుటుంబాలకు అందజేశారు. రెడ్డి సంఘం సభ్యుడు శేరి రాజిరెడ్డి ఇటీవల మృతిచెందగా అట్టి ఇన్సూరెన్స్ డబ్బులను వారి కుమారుడు హరీష్ రెడ్డికి 20వేల రూపాయల నగదును అందజేశారు.రెడ్డి సంఘ సభ్యులు ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాంతాలా మహిపాల్ రెడ్డి,కార్యదర్శి కాంతాల అజేందర్ రెడ్డి, కోశాధికారి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మంకు శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,కూతురు శరభందర్ రెడ్డి,ఇనుగాల ఐలారెడ్డి,కూతురు సంపత్ రెడ్డి,కూతురు శ్రీపతి రెడ్డి, ధోనపాటి కృష్ణారెడ్డి,సంజీవరెడ్డి,కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,సంధి శ్రీనివాస్ రెడ్డి,కూతురు వెంకటరెడ్డి, పాలకవర్గం డైరెక్టర్స్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
ANNIVERSARY
vishalabharathi Telugu Daily




# మా ఊరి పొలిమేర -2 నా సొంత సినిమా లాంటిది

“మాఊరి పొలిమేర’ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న చిత్రం “మా ఊరి పొలిమేర 2” డా.అనిల్ విశ్వనాథ్. దర్శకుడు. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య, రాకేందు మౌళి ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి గౌరికృష్ణ నిర్మాత. నవంబరు 3న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ కథానాయకుడు అడవి శేష్‌తో పాటు బ్లాక్‌బస్టర్ నిర్మాత ఎస్‌కేఎన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలో ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్రను పోషించిన దర్శకుడు కరుణకుమార్ తో, ప్రముఖ గాయకుడు పెంచలదాస్‌తో పాటు చిత్రంలో నటించిన నటీనటులు చిత్ర సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ఈ వేదికపై చిత్ర బిగ్ టికెట్‌ను అతిథులు అడవి శేష్, ఎస్‌కేఎన్‌లు ఆవిష్కరించారు. అనంతరం అడవి శేషు మాట్లాడుతూ “నా ఫస్ట్ సక్సెస్ క్షణంకు వర్క్ చేసిన టీమ్ అంతా ఈ టీమ్‌లో వున్నారు. ముఖ్యంగా ఈ చిత్ర దర్శకుడు అనిల్ నాకు మంచి స్నేహితుడు. అతని ప్రతిభ నాకు తెలుసు. ఈ రోజు అతను ఓ బ్లాక్‌బస్టర్ సినిమా తీసి దానికి సీక్వల్ తీయడం ఆనందంగా వుంది. ఇది నా సొంత సినిమా లాంటింది.ఈ చిత్రానికి ఎంతో మంది టాలెంటెడ్ పీపుల్ వర్క్ చేశారు. తప్పకుండా ఈ చిత్ర మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ సినిమాకు హిట్ కళ కనిపిస్తుంది. కొత్త కంటెంట్‌ను ఆడియన్స్ తప్పకుండా ఆదరిస్తారు. ఈ టీమ్ కష్టం కనిపిస్తుంది. ఈ సినిమా పార్ట్ 1ను ఓటీటీలో చూసిన మనం పొలిమేర 2ను థియేటర్‌లో చూసి ఆ ట్విస్ట్‌లు ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.

# 'డబుల్ ఇస్మార్ట్' కోసం సిక్స్ ప్యాక్ లో రామ్ పోతినేని



హీరో రామ్ పోతినేని మళ్లీ ఉస్తాద్ మోడ్‌లోకి వచ్చారు. సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాధ్ తో చేస్తున్న తన పాన్ ఇండియా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్‌ను తిరిగి ప్రారంభించారు. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ జరుగుతోంది. తన మునుపటి చిత్రం 'స్కంద' కోసం బరువు పెరిగిన రామ్, డబుల్ ఇస్మార్ట్ కోసం కొన్ని కిలోల బరువు తగ్గారు. ఈ సినిమా కోసం రామ్ సిక్స్‌ప్యాక్ అబ్స్ సాధించారు. రామ్ పంచుకున్న ఫోటోలు తన కండలు తిరిగిన ఫిజిక్ ని ప్రజెంట్ చేశాయి. రామ్ తన ముఖాన్ని దాచుకున్నప్పటికీ, వెస్ట్ లో మాచోగా కనిపిస్తున్నారు. రామ్‌ని ఈ మేకోవర్ చేసిన క్రెడిట్ పూరి జగన్నాధ్‌కి కూడా దక్కుతుంది. రామ్, పూరి జగన్నాధ్ డెడ్లీ కాంబినేషన్‌లో బ్లాక్‌బస్టర్ అయిన 'ఇస్మార్ట్ శం కర్'కి సీక్వెల్ అయిన డబుల్ ఇస్మార్ట్ ను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాధ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్నారు.

మాస్, యాక్షన్ సినిమాలని ఇష్టపడేవారికి ఈ సినిమా సరికొత్త అను భూతినిస్తుంది. సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో హైబడ్జెట్ తో డబుల్ ఇస్మార్ట్ రూపొందుతోంది. 'డబుల్ ఇస్మార్ట్' మార్చి 8, 2024న మహా శివరాత్రికి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం , హిందీ భాషల్లో విడుదల కానుంది.

# నవంబర్ 24న 'ఆదికేశవ'



మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదికేశవ'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మ్యాడ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సితార సంస్థ నుంచి వస్తున్న చిత్రమిది. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకొని, ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. అలాగే జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి 'సిత్తరాల సిత్రావతి', 'హే బుజ్జి బంగారం', 'లీలమ్మో' విడుదలై విశేష ఆదరణ పొందాయి. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించిన నిర్మాత ఎస్. నాగవంశీ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ప్రస్తుతం క్రికెట్ వరల్డ్ కప్ జరుగుతోంది. ఈ వరల్డ్ కప్ లో భారత్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. భారత్ విజేతగా నిలుస్తుందనే అంచనాలున్నాయి. ఈ వరల్డ్ కప్ ప్రభావం సినిమాలపై పడుతుంది. ముఖ్యంగా భారత్ మ్యాచ్ లు ఉన్న సమయంలో థియేటర్ల దగ్గర సందడి వాతావరణం కనిపించడంలేదు. అందుకే నవంబర్ 10వ తేదీన విడుదల కావాల్సిన 'ఆదికేశవ'ను నవంబర్ 24వ తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, "ఈ వరల్డ్ కప్ ఫీవర్ చూస్తున్నారు కదా.. ఇండియా మ్యాచ్ ఉన్నప్పుడు సినిమాల వసూళ్ళపై ప్రభావం పడటం మేం గమనించాం. పైగా ఇప్పుడు సెమీ ఫైనల్స్ వస్తున్నాయి. ఇండియా ఫైనల్ కి వెళ్ళి, వరల్డ్ కప్ గెలుస్తుందనే అంచనాలు అందరిలో ఉన్నాయి. అందుకే ఈ సమయంలో విడుదల చేయడం కరెక్ట్ కాదని చిత్ర బృందం, డిస్ట్రిబ్యూటర్స్ అందరితో చర్చించి నవంబర్ 24న విడుదల చేయాలని నిర్ణయించాం. సినిమా మీద చాలా నమ్మకంగా ఉన్నాం. ఈ సినిమా ఖచ్చితంగా అందరినీ అలరిస్తుంది" అన్నారు.




# దేవరలో జాన్వీ లుక్ అదుర్స్..!

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ లేటెస్ట్ మూవీ దేవర. ఈ సినిమాకు కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను రెండు పార్టులుగా రిలీజ్ చేస్తామని ఇప్పటికే మూవీ ప్రకటించింది. ఈ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుంది శ్రీదేవీ కూతురు జాన్వీకపూర్. ఇప్పటికే ఈ ముద్దుగుమ్మ మీద షూటింగ్ దాదాపు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు ఈ మూవీ నుంచి జాన్వీకి సంబంధించిన కొత్త అప్ డేట్ ఇచ్చింది మూవీ టీం.

దేవర సినిమాలో తంగం పాత్రలో జాన్వీ నటిస్తోంది. దీనికి సంబంధించిన కొత్త లుక్ ను రివీల్ చేసింది మూవీ టీం. లంగా ఓణీతో పక్కా పల్లెటూరి అమ్మాయిలా కనిపిస్తోంది జాన్వీ. అయితే ఈ సినిమాలో జాన్వీ నెగిటివ్ రోల్ లో నటిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కానీ ఈ లుక్ చూస్తే మాత్రం సాఫ్ట్ గా కనిపిస్తుంది. మరీ చూడాలి అమ్మడిలో ఎన్ని షేడ్స్ ఉన్నాయో. ఇక ఈ సినిమా ప్రస్తుతం గోవాలో షూటింగ్ జరుపుకుంటోంది. ఆ తర్వాత కర్నాటకలోని గోకర్ణలో వేసిన భారీ సెట్టింగ్ లో కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నారు. ఈ సినిమా ఫస్ట్ పార్ట్ ను 2024 ఏప్రిల్ 5న రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తునున్నారు.

# సల్మాన్ ఖాన్ 'టైగర్ 3' అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్



యశ్ రాజ్ ఫిల్మ్స్ తమ లేటెస్ట్ చిత్రం 'టైగర్ 3' దీపావళి పండుగ సీజన్‌లో సందడి చేయడానికి రెడీగా ఉంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రాబోతోన్న ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ కత్రినా కైఫ్ జంటగా నటించారు. దీపావళి సందర్భంగా నవంబర్ 12 అంటే ఆదివారం నాడు 'టైగర్ 3'సినిమాని రిలీజ్ చేయబోతోన్నారు. నవంబర్ 12న ఉదయం ఏడు గంటలకు మొదటి షో పడిపోనుందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. నవంబర్ 5 నుంచి ఇండియాలో బుకింగ్స్ ఓపెన్ కానున్నాయని నిర్మాతలు ప్రకటించారు. స్పాయిలర్స్‌ను కట్టడి చేసేందుకు ఏడు గంటలకు షోను వేయమని అభిమానుల నుంచి ఒత్తిడి రావడంతో నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏక్ థా టైగర్, టైగర్ హై జిందా, వార్, పఠాన్ వంటి బ్లాక్ బస్టర్ల తరువాత వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా రాబోతోన్న ఐదో చిత్రమే ఈ టైగర్ 3. ఈ చిత్రాన్ని మనీష్ శర్మ తెరకెక్కించాడు. మల్టీప్లెక్సుల్లోని అన్ని ఫార్మాట్లలో ఈ చిత్రం రానుంది. 2డీ, ఐమాక్స్ 2డీ, 4డీఎక్స్ 2డీ, పీవీఆర్ ఎక్స్‌ఎల్, డీబాక్స్, ఐసీఈ, 4డీఈ మోషన్ ఇలా అన్ని ఫార్మాట్లలో రానుంది. వైఆర్‌ఎఫ్ యూనివర్స్‌లో భాగంగా రాబోతోన్న ఈ చిత్రాన్ని భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతోన్నారు. హిందీ, తమిళ్, తెలుగు ఇలా అన్ని భాషల్లో రాబోతోంది.

# 24న ప్రపంచవ్యాప్తంగా కోట బొమ్మాళి పీ ఎస్



తెలుగులో అనేక సినిమాలు నిర్మించి సూపర్ హిట్లు, బ్లాక్ బస్టర్లు అందుకుంది గీతా ఆర్ట్స్ 2 సంస్థ. GA2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతి రోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి సినిమాలు నిర్మించగా కొన్ని ఇతర భాషలు సినిమాలను కూడా తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్ లనుఅందుకున్నారు.తాజాగా మలయాళ సూపర్ హిట్ నాయాట్టు కి రీమేక్ గా కోట బొమ్మాళి పీఎస్ ను నిర్మించింది జీఏ 2 సంస్థ. ఈ సినిమాకి నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు.తేజ మార్నిదర్శకుడు. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్ కు చక్కని స్పందన రాగా, ఇటీవల విడుదల చేసిన లింగి లింగి లింగిడి అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు కొన్ని కోట్ల వ్యూస్ లభించడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ గా మారి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. దీంతో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించింది చిత్రబందం. నవంబరు 24న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా నేడు విడుదల తేది పోస్టర్ నువిడుదల చేశారు. ఇప్పటికే విడుదల చేసిన లింగిడి లింగిడి మాస్ జానపదం పాటతో అందరిలో సినిమాపై అంచనాలు పెరిగాయి. పోలీస్ కు రాజకీయనాయకుడికి మధ్య జరిగే పవర్ ఫుల్ పొలిటికల్ పవర్ గేమ్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలంగాణలో ఎన్నికలు జరిగే సమయంలో నవంబరు 24న విడుదల కానుండంతో ఈ సినిమాపై అందరిలోనూ మరింత ఆసక్తి పెరిగింది. , జోహార్, అర్జున ఫాల్గుణ వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపునందుకున్న తేజ మార్ని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.




# అల్ట్రా స్టైలిష్ లో మనోజ్ జోడి

ప్రేమించి పెళ్లి చేసుకున్న మంచు మనోజ్ భూమా మౌనిక జోడి ఏదైనా వేడుకల్లో పాల్గొంటే స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తున్నారు. ఇటీవల ముంబైలో జరిగిన జియో ప్లాజా కార్యక్రమంలో కూడా ఈ జంట అందరిని ఎంతగానో ఆకర్షించింది. మనోజ్ జిప్పర్ అలంకారాలతో బ్లాక్ టక్సేడోలో డాషింగ్‌గా కనిపించాడు. అలాగే నిగనిగలాడే పేటెంట్ లెదర్ షూస్‌తో లుక్‌ను హైలెట్ చేశాడు. మౌనిక భూమా మంచు షీర్ & శాటిన్ కార్సెట్‌తో బ్లాక్ శాటిన్ ప్యాంట్‌సూట్‌లో మురిసిపోయింది. అలాగే ఆమె మిరుమిట్లు గొలిపే డైమండ్ డాంగ్లర్‌లతో బ్లింగ్‌ను జోడించింది. జియో దిగ్గజం ముకేశ్ అంబానీతోనిని కలిసిన ఈ జంట ఆయనతో మాట్లాడిన అనంతరం బ్యూటిఫుల్ స్టిల్స్ తో ఫొటోలకు పోజులు ఇచ్చారు. ఈ వేడుకలో చాలామంది బాలీవుడ్ సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఇక మంచు మనోజ్ జోడి కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. చాలాకాలం నుంచి ఫ్యామిలీ ఫ్రెండ్స్ అయినటువంటి మనోజ్ మౌనిక పాలిటిక్స్ లలో కూడా అనుభవం కలిగిన వారే. ఇక పెళ్లి చేసుకున్న అనంతరం వీరు ఇప్పుడు పాలిటిక్స్ లోకి కలిసి అడుగు వేసే అవకాశం ఉన్నట్లు చాలా రకాల గాసిప్స్ వచ్చాయి.

# అను.. ఎర్రటి పైట కొంగుతో ఎంత అందమో..

నాని, అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ ఇలా క్రేజ్ ఉన్న హీరోలతోనే అవకాశాలు అందుకున్న బ్యూటీ అను ఇమ్మానుయేల్. ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా కొంతకాలం పాటు బాగానే హడావిడి చేసిన ఈ బ్యూటీ కొన్ని డిజాస్టర్ తో మాత్రం ఒక్కసారిగా డౌన్ అయిపోయింది. మళ్ళీ మరో రేంజ్ తగ్గ హీరోలతో అయితే అవకాశాలు అందుకోలేకపోయింది. ఇక అను పాప అవకాశాలు వస్తున్నా రాకపోయినా కూడా తన గ్లామర్ తో మాత్రం సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు హడావిడి చేస్తూనే ఉంది. రీసెంట్ గా కూడా మరోసారి ఊహించని గ్లామర్ తోనే ఫాలోవర్స్ ను ఎట్రాక్ట్ చేసింది. ఎర్రటి చీరలో అమ్మడు తన ఎద అందాలతో ఘాటైన లుక్స్ తో స్టిల్ ఇచ్చింది. ఇక ఈ ఫోటో నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. Also Read - జగతి.. గ్లామర్ ఫైర్ ఆగేలా లేదు! అమ్మడు గతంలో కూడా ఎంత ఘాటైన లుక్స్ లో కనిపించింది. కానీ ఈ ఈ లుక్కు మాత్రం మెస్మరైజ్ చేసే విధంగా ఉంది అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అమ్మడి అందానికి ప్రస్తుతం అగ్ర హీరోయిన్స్ లో ఒకరిగా కొనసాగాలి. కానీ దురదృష్టం చాలాకాలంగా ఆమెను వెంటాడుతోంది. ఎందుకంటే పెద్ద హీరోలతో క్రేజీ కాంబినేషన్స్ లో సినిమాలు వస్తున్నప్పటికీ అవి దారుణంగా డిజాస్టర్ అవుతున్నాయి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ అజ్ఞాతవాసి, అల్లు అర్జున్ నా పేరు సూర్య రెండు సినిమాలు కూడా ఈ అను కెరీర్ ను గట్టిగానే దెబ్బ కొట్టాయి. ఆ రెండు సినిమాలు సక్సెస్ అయ్యి ఉంటే కెరియర్ మరొక రేంజ్ లో ఉండేది. Also Read - పిక్ టాక్: అల్ట్రా స్టైలిష్ లో మనోజ్ జోడి ఇక ప్రస్తుతం అమ్మడి హోప్స్ అన్ని కూడా కార్తీక్ జపాన్ సినిమా పైనే ఉన్నాయి. ఈ సినిమా టీజర్ ట్రైలర్ కూడా కాస్త డిఫరెంట్ గా ఉన్నాయి. దీంతో అటు తమిళంలోనే కాకుండా ఇటు తెలుగులో కూడా కాస్త బజ్ అయితే పెరిగింది. అంతేకాకుండా సినిమా కథలో ఆమె పాత్ర కూడా చాలా కీలకంగా ఉండబోతుందట. జపాన్ సినిమాతో మంచి సక్సెస్ ఎందుకని సౌత్ ఇండస్ట్రీలో బిజీ అవ్వాలని అనుకుంటుంది. మరి ఆ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.